# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,124 | పేజీలు -12 | సోమవారం - 02 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## జలమండలికి భూ కేటాయింపులు రద్దు

- శారదాపీఠం భూముల అంశంపై సీఎం ఆరా



- శారదాపీఠం భూములపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం

2లో

## వైద్య రంగానికి బడ్జెట్‌లో 6 శాతంతో నిధుల వెల్లువ




2లో

- క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం: సీఎం చంద్రబాబు
- 15 ఏళ్లలోపు బాలికలకు ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ షురూ

## 'ఇరాన్‌పై దాడుల్ని భారత్ ఖండించాలి'

'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం



2లో

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య చట్టవిరుద్ధం

ఆయన షియా సమాజానికి గొప్ప నాయకుడు'

ఇరాన్‌పై దాడుల్ని తక్షణమే ముగియాలని.ఈ విషయంలో భారత ప్రభుత్వం తన పాత్ర పోషించాలి



## పేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం..

### 15 మంది మృతి

- మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో పేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో ప్రమాదం
- కటోల్ తహసీల్‌లోని ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఘటన
- డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో పేలుడు సంభవించినట్లు వెల్లడి
- క్షతగాత్రులు ఆసుపత్రికి తరలింపు, కొనసాగుతున్న సహాయక చర్యలు

2లో

# జూన్ 2న తెలంగాణ పండుగ ఘనంగా జరుపుకోవాలి

## మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక

- ★ ప్రజాపాలనప్రగతి ప్రణాళిక పేరుతో రాష్ట్రమంతటా ప్రత్యేక కార్యక్రమం
- ★ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు...
- ★ పౌర సేవలను సులభతరం చేసేలా సాంకేతిక సంస్కరణలు
- ★ సంస్కరణల కోసం సీనియర్ ఐఏఎస్ జయేశ్ ఆధ్వర్యంలో కమిటీ
- ★ ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక
- ★ 4న కలెక్టర్ల సమావేశంలో అందరి పనితీరుపై మాట్లాడతా
- ★ కార్యదర్శుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: ప్రజాప్రభుత్వ పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'కార్యక్రమం చేపడుతున్నట్లు

మిగతా..2లో

## ఈ హత్య కిరాతకమైన చర్య... ఖమేనీ మరణంపై ఘాటుగా స్పందించిన పుతిన్




- అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి
- ఈ ఘటనను సినికల్ మర్డర్ గా అభివర్ణించిన పుతిన్
- ఖమేనీ కుటుంబ సభ్యులు మరియు సైనిక అధికారులు కూడా మృతి
- అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన అంటూ రష్యా అధ్యక్షుడు లేఖ
- ఇది తమ చట్టబద్ధమైన హక్కు అంటూ ఇరాన్ ప్రతీకార హెచ్చరికలు

2లో


# ఖమేనీ హత్య హేయమైన చర్య

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ

ప్రజాస్వామ్య దేశాల తీరు హేయమంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం

మహాత్మా గాంధీ సూక్తులను గుర్తు చేస్తూ శాంతి ఆవశ్యకతపై ట్వీట్

గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను రక్షించాలని మోదీకి డిమాండ్



వయనాడ్ : వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఖమేనీ మరణించడం, అనంతరం

మిగతా..2లో



2లో

### అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సైన్యాధిపతి మౌసవి మృతి

టెహ్రాన్‌లో రక్షణ మంత్రి, ఐఆర్‌జీసీ చీఫ్‌తో పాటు ఏడుగురు కమాండర్ల మరణం

సుప్రీం లీడర్ ఖమేనీ మృతిని ధృవీకరించిన ఇరాన్ ఆర్మీ

అమెరికా, ఇజ్రాయెల్ పై తీవ్ర స్థాయిలో ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరిక

# వేసవి భగభగలు

- ఈ వేసవిలో అత్యధిక వేడిమి రోజులే ఉండే చాన్స్
- ఏప్రిల్ మొదటి వారం నుంచే 40 డిగ్రీలు దాటనున్న గరిష్ట ఉష్ణోగ్రతలు... మే నెలలో గరిష్టంగా
- 44 నుంచి 46 డిగ్రీ సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు
- ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం
- భూపాలపల్లి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాలుల ప్రభావం



హైదరాబాద్: వేసవి భగభగలు తీవ్రమవుతున్నాయి. ప్రస్తుతం సాధారణ స్థితిలో నమోదు కావాల్సిన ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదవుతుండగా రానురాను తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మార్చి నుంచి మే మధ్య కాలాన్ని వేసవి సీజన్‌గా పరిగణిస్తాం. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి రెండో వారం

మిగతా..2లో

## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన సీఎం



విద్యార్థినికి టీకా వేస్తున్న ఆరోగ్య సిబ్బంది, చిత్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్

విజయనగరం, న్యూస్‌టుడే, చీపురుపల్లి/గ్రామీణం: భవిష్యత్తులో క్యాన్సర్ రహిత సమాజానికి అందరం పాటుపడదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో శనివారం ఆయన ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలో ఈ ప్రక్రియ తీరును పరిశీలించారు. 14 ఏళ్ల బాలికలు ఎ.పావని, పి.కౌశల్యకీర్తి, కె.లావణ్య, పి.జోషికకు టీకాలు వేయించారు. అనంతరం వారితో మాట్లాడారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, డైరెక్టర్ కె.పద్మావతి, రాష్ట్ర ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ జీవనరాణి తదితరులు పాల్గొన్నారు

# దేవుడికి ద్రోహం చేస్తే క్షమించను

## గంజాయి బ్యాచ్, రౌడీలూ.. ఖబడ్దార్!

- ★ త్వరలో 'ఏఐ డాక్టర్' సేవలు
- ★ కర్నూలులో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్
- ★ దిగ్గజ సంస్థల రాకతో ఉత్తరాంధ్రలో పేదరికం దూరం
- ★ రావివలస ప్రజావేదికలో సీఎం చంద్రబాబు
- ★ పేదల ఇళ్లకు వెళ్లి, సామాజిక పింఛన్ల పంపిణీ



విజయనగరం: ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెంచేందుకు అత్యాధునిక వైద్యసేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యరంగాన్ని బలోపేతం చేస్తున్నామని, ఇప్పటికే సంజీవని పేరిట డిజిటల్ హెల్త్ రికార్డుల నమోదు చేపట్టామని గుర్తుచేశారు. త్వరలో 'ఏఐ డాక్టర్' ద్వారా రోగులకు ప్రాథమిక అంశాల్లో సందేహాలు నివృత్తి చేస్తామని, అవసరమైతే చికిత్స కూడా జరిగేలా చూస్తామన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. తొలుత చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించారు.

మిగతా..2లో

## మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం..

అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు



2లో

### అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం

ప్రతీకారంగా గంటల వ్యవధిలోనే విరుచుకుపడ్డ ఇరాన్ సైన్యం

కువైట్, దుబాయ్‌లోని అమెరికా బేస్‌లే లక్ష్యంగా క్షిపణి దాడులు

దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సహా పలు కీలక ప్రాంతాల్లో పేలుళ్లు

యుద్ధం విస్తరించే ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన

ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. ఇరాన్ అణు చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడిగా నిర్వహించిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. టెహ్రాన్‌తో పాటు పలు నగరాలపై జరిగిన ఈ భీకర వైమానిక దాడులకు

మిగతా..2లో

## మల్లూరు గిరిధామం.. భక్తి పారవశ్యం!



ఖమ్మం(లోకల్ గైడ్)సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారుశ్రీలక్ష్మీనరసింహుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలుపాల్గొన్న మంత్రి సీతక్క గారు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు, పొంగులేటి ప్రసాద్ రెడ్డి గారు దంపతులురాష్ట్రం సుభిక్షంగా ఉండాలని నారసింహుడికి నీరాజనాలుప్రకృతి ఒడిలో.. పచ్చని అడవుల మధ్య కొలువైన మల్లూరు హేమాచల క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. ములుగు జిల్లా మంగపేట మండలంలోని హేమాచల లక్ష్మీనరసింహ స్వామి వారిని ఆదివారం ఉదయం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు దర్శించుకున్నారు. తన సతీమణి మాధురితో కలిసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.చింతామణి జలపాతాల నడుమ, స్వయంభూవుగా వెలసిన హేమాచల నారసింహుడి సన్నిధిలో మంత్రి దంపతులు భక్తిశ్రద్ధలతో గడిపారు. గర్భాలయంలో స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, అర్చనల్లో వారు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఈ సందర్భంగా వారు ప్రార్థించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి, వేద ఆశీర్వచనం పలికారు.ఈ పర్యటనలో ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) గారు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. వారితో పాటు మంత్రి పొంగులేటి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గారు, ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు కూడా ఆలయానికి చేరుకుని స్వామివారికి నీరాజనాలు అర్పించారు.పూజా కార్యక్రమాల అనంతరం మంత్రి పొంగులేటి గారిని చూడటానికి తరలివచ్చిన స్థానిక ప్రజలను, కార్యకర్తలను ఆయన ఎంతో ఆత్మీయంగా పలకరించారు. అడవి బిడ్డల ఆరాధ్య దైవమైన మల్లూరు స్వామి క్షేత్రం.. మంత్రుల రాకతో మరింత కళకళలాడింది.

## ఎస్సీ వర్గీకరణ పోరు లో.....
## మాదిగ అమరులకు ఘన నివాళి

అమరుల త్యాగాలను మర్చిపోలేము.....

కూరపాటి సునీల్ మాదిగ( ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు)



మధిర:లోకల్ గైడ్ :మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా మధిర నియోజకవర్గ కేంద్రంగా మధిర మండల ఇంచార్జ్ పార్శపు ఏనొక మాదిగ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ....మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన త్యాగాలు మర్చిపోలేము అని ఈరోజు జాతి ఆకాంక్షన వర్గీకరణ సాధనలో మాదిగల అమరుల త్యాగాలను వర్ణించలేమని జాతి పట్ల వారికున్న నిజమైన త్యాగస్ఫూర్తి మీ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉద్యమాలకు మందకృష్ణ మాదిగ సారథ్యంలో ప్రయాణిస్తామని ప్రతి మాదిగ బిడ్డ పని చివర శాస వరకు వర్గీకరణ సాధనలో పశువులు బాసిన త్యాగాలను గుండెల్లో పెట్టుకోవాలని సునీల్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో.... ఖమ్మం జిల్లా నాయకులు కనకపుడి శీను మాదిగ ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు ఎస్.కె రంజాన్ ఎమ్మెస్ పి మండల సీనియర్ నాయకులు దేవదాస్ మాదిగ ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు మేషపోగు ఇర్మియ మాదిగ ఎమ్మార్పీఎస్మండల అధికార ప్రతినిధి దోర్నాల ఆంజనేయులు మాదిగ ఎమ్మెస్ వి సీనియర్ నాయకులు లి ఎస్.కె జమీర్మాదిగ యువజన నాయకులు కూరపాటి సురేష్ మాదిగరావూరి రాజా మాదిగ కన్నె పోగు శ్రీను మాదిగనల్లమోతు కన్నా మాదిగతదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వాహన బీమా రాకెట్ బట్టబయలు..9 మంది అరెస్ట్






సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ వాహన బీమా పాలసీలు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ వెల్లడించారు. మొత్తం తొమ్మిది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి మృణాల్ కుమార్ ఫిర్యాదు మేరకు, జీడిమెట్ల పరిధిలోని ఎన్ఎల్బి నగర్ ప్రాంతంలో కొందరు ప్రముఖ బీమా సంస్థల పేర్లతో నకిలీ వాహన బీమా పత్రాలు తయారు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి ప్రత్యేక బృందంతో ఫిబ్రవరి 27న దాడులు నిర్వహించారు. ఈ దాడులలో రఘుల రవి, శివ కుమార్, ఎస్. కుర్తి మాణిక్యరావు, కొత్త బాబు రావు, రఘుల మహేష్, తదాకల గిరిధర్ గౌడ్, మోర నరసింహ, కుందుంగారి నాగరాజు, జెర్పుల కిషన్లను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి భారీ సంఖ్యలో నకిలీ బీమా పాలసీలు, స్టాంపులు, పత్రాల తయారీ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. అత్యవసర బీమా రిన్యూవల్ అవసరమైన వాహనదారులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠా వ్యవస్థీకృతంగా మోసాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఈ ముఠాతో సంబంధం ఉన్న మరికొందరిని కూడా విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నకిలీ పాలసీల కారణంగా ప్రమాదాల సమయంలో చట్టపరమైన, ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించిన పోలీసులు, వాహన బీమా తీసుకునే ముందు అధికారిక వెబ్సైట్లు లేదా కంపెనీ అధీకృత ఏజెంట్ల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

## మాదాపూర్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

-ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాదాపూర్: శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ సూచించారు. ఈ మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏషియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ (ఏఐఎన్ యు) వారి సౌజన్యంతో ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ నవీన్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం పాల్గొని సిబ్బందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించింది. రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్ పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, కిడ్నీ పనితీరును తెలియజేసే క్రియాటినిన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. పరీక్షల అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ..కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణపై కీలక సూచనలు చేశారు.రక్తంలో క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించి, కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడు కోవాలంటే ప్రతిరోజూ తగినంత నీరు త్రాగాలని, ఆహారంలో ఉప్పు వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ శిబిరం ద్వారా పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిస్థితులపై సమగ్ర అవగాహన కలిగి, ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం లభించిందని అధికారులు పేర్కొన్నారు.

## అసెంబ్లీ నుంచి మున్సిపల్ దాకా.. అంతా 'వన్ సైడ్'!



ఖమ్మం(లోకల్ గైడ్)- ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మా పక్షమే.. కుతంత్రాలకు దేవుడు శిక్ష వేస్తాడు ప్రతిపక్ష నేతలు ఒంటి నిండా విషం నింపుకుని చిమ్ముతున్నారు వర్షాకాలం పంట నాటికి 'పాలెం వాగు' పూర్తి చేస్తాం భద్రాచల నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయతో కలిసి నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లకు సన్మానంభద్రాచలం : "రెండేళ్ల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలై.. పార్లమెంట్, ఉప ఎన్నికలు, మొన్నటి పంచాయతీ ఎన్నికలు, తాజాగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల దాకా ప్రజలు కాంగ్రెస్ పార్టీని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఏ ఎన్నిక వచ్చినా తీర్పు 'వన్ సైడ్'గానే ఉంది. ఇది జీర్ణించుకోలేని గత పాలకులు ఒంటి నిండా విషాన్ని నింపుకుని చిమ్ముతున్నారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు, ఆ భగవంతుడు వారికి తగిన బుద్ధి చెప్పడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భద్రాచలం నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన సభలో ఆయన ప్రసంగించారు.



### ప్రజా విజయాన్ని జీర్ణించుకోలేక విష ప్రచారం!

పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన వారు ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని పొంగులేటి ధ్వజమెత్తారు. "అప్పుల రాష్ట్రంలోనూ మేము పేదవాడి ప్రేమను పొందుతూ, వారు చేయలేని పనులు చేసి చూపిస్తుంటే ప్రతిపక్షాలకు అరగడం లేదు. అందుకే ముఖ్యమంత్రిపై, మంత్రులపై అవాకులు చెవాకులు పేలుతున్నారు. నిజం చెప్పే ధైర్యం, జ్ఞానం వారికి ఆ దేవుడు ఇవ్వలేదు. మళ్ళీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాత సీట్ల కంటే మరో 10 స్థానాలు అదనంగా గెలిచి, తెలంగాణ గడ్డపై మరోమారు మూడు రంగుల జెండా రెపరెపలాడటం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.లక్ష కోట్లు దోచారు.. పాలెం వాగును వదిలేశారుగత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దోచుకున్నారని మంత్రి ఆరోపించారు. "దివంగత నేత రాజశేఖర్ రెడ్డి పాలెం వాగు ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే, పదేళ్ల పాలనలో దానిని పూర్తి చేయాలనే జ్ఞానం వీరికి రాలేదు. 15 వేల ఎకరాలకు నీరు రావాల్సి ఉంటే, కేవలం 3-4 వేల ఎకరాలకే అందుతోంది. రెండు మూడు రోజుల్లోనే సీతక్క, నేను, ఇరిగేషన్ మంత్రి చర్చించి, రాబోయే వర్షాకాలం పంట నాటికి పాలెం వాగు మిగిలిన పనులన్నీ పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. అలాగే రాళ్లవాగు వంతెనను కూడా ఇదే సీజన్లో పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు.ఖాతాల్లోకి నేరుగా 'ఇందిరమ్మ' నిధులుఒకటో తారీఖున ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు పడ్డట్టే, ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే ఇందిరమ్మ ఇళ్ల నిధులు జమ చేస్తున్నాం. ములుగు, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట ప్రాంతాల్లో తార్పాల్ గుడిసెల కింద నివసించే నిరుపేదలను చూసి, ఈ నియోజకవర్గాలకు మొదటి విడతలో అదనపు ఇళ్లను కేటాయించాం. ఏప్రిల్లో రెండో విడత ఇస్తాం.. ఇలా మొత్తం మూడు విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తాం. ఇది కాగితాలకే పరిమితమయ్యే ప్రభుత్వం కాదు.

### అధికార తాళం చెవి మీ దగ్గరే ఉండాలి!

కొత్తగా ఎన్నికైన మహిళా సర్పంచులకు మంత్రి పొంగులేటి ఆత్మీయ పిలుపునిచ్చారు. "మీరు ఎన్నికయ్యారు.. పరిపాలన కూడా మీరే చేయండి. అధికార తాళం చెవులను మా తమ్ముళ్ల (భర్తల) చేతికి ఇచ్చి మీరు వెనుక ఉండకండి. మంత్రి సీతక్క ఏ విధంగా ధైర్యంగా పాలిస్తున్నారో, మీ గ్రామ పంచాయతీల్లో మీరు కూడా అదే విధంగా పాలించి ఆదర్శంగా నిలవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), స్థానిక పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వీకెండ్ స్పెషల్ మద్యం సేవించి వాహనం నడపడం తనిఖీలు

-281 మందిపై కేసులు నమోదు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసుల కఠిన చర్యలు





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) తనిఖీలు నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు 281 మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ డీసీపీ-× రంజన్ రతన్ కుమార్ తెలిపారు. వీకెండ్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా నగరవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టగా మొత్తం 281 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిలో 224 మంది ద్విచక్ర వాహనదారులు, 08 మంది ఆటో రిక్షా డ్రైవర్లు, 42 మంది కార్ డ్రైవర్లు, 07 మంది భారీ వాహనదారులు ఉన్నారు. రక్తంలో మద్యం మోతాదు (బిఏసి) ఆధారంగా వర్గీకరణ ఇలా ఉంది: 36 మిల్లీగ్రాములు,100 మిల్లీలీటర్లు నుంచి 200 మిల్లీగ్రాములు, 100 మిల్లీలీటర్లు మధ్య-246 మంది, 201 మిల్లీగ్రాములు, 100 మిల్లీలీటర్లు నుంచి 300 మిల్లీగ్రాములు,100 మిల్లీలీటర్లు మధ్య-19 మంది, 301 మిల్లీగ్రాములు,100 మిల్లీలీటర్లు నుంచి 550 మిల్లీగ్రాములు, 100 మిల్లీలీటర్లు మధ్య-16 మంది, పట్టుబడిన వారందరినీ చట్టపరంగా కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే బిఎన్ఎస్-2023లోని సెక్షన్ 105 (హత్యకు సమానంకాని ప్రాణహానికర చర్య) కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ నేరానికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉంది. ఇక గత వారం (2026 ఫిబ్రవరి.23-2026 ఫిబ్రవరి 28)లో నమోదైన 218 మద్యం సేవించి వాహనం నడపడం కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 13 మందికి జరిమానాతో పాటు జైలు శిక్ష, 05 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ, 200 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని, మద్యం సేవించిన పక్షంలో వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలు వినియోగించు కోవాలని పోలీసులు సూచించారు.

## నడిగడ్డ తండాలో బీఆర్ఎస్ పాదయాత్ర

-ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ..సంతోష్ రెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మియాపూర్ నడిగడ్డ తండాలో సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద నుంచి బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు కలిసి ప్రజా సమస్యలపై పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రలో భాగంగా నడిగడ్డ తండా కాలనీలోని ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, శానిటేషన్ సదుపాయాలు సరిగా లేకపోవడం, బస్తీ దవాఖానలో తగిన సౌకర్యాలు లేకపోవడం, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు అందకపోవడం వంటి అనేక సమస్యలను కాలనీవాసులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే యూజీడీ పనులు సరిగా జరగకపోవడంతో పిల్లలకు అంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా శేరిలింగంపల్లి ప్రజలు ఓట్లేసి గెలిపించిన ఎమ్మెల్యే ఆరికేపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్వలాభం కోసం పార్టీ మారి భూ కబ్జాదారులకు అండగా నిలుస్తూ, కాలనీ వాసుల సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు. నడిగడ్డ తండా అసలు లేదని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, 400కి పైగా రేకుల ఇండ్లు ఉన్న నడిగడ్డ తండా ప్రజలను పథకాల నుండి ఎందుకు తప్పిస్తున్నదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలనే ఆశతో గెలిపించిన ప్రజాప్రతినిధి తమ నమ్మకాన్ని వమ్ము చేశారని విమర్శించారు. కావున నడిగడ్డ తండాలో రోడ్లు, డ్రైనేజీలు, శానిటేషన్, యూజీడీ పనులు తక్షణమే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని జీహెచ్ఎంసీ అధికారులను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి సప్తపది ఫంక్షన్ హాల్ లో
## శ్రీకాంత్ ఫౌండర్ & టెక్నికల్ డైరెక్టర్ వారి 13కరాటే
## ఛాంపియన్ షిప్ 2026 కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న

సత్తుపల్లి డాక్టర్ మట్టా రాగమయి ..



పెనుబల్లి:లోకల్ గైడ్ :పెనుబల్లి మండలం, బయ్యాన్న గూడెం గ్రామం లో పులిచర్ల రమణ గారి నివాసం లో ఉప్పలమ్మ పూజా కార్యక్రమం లో పాల్గొన్న . రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, మరియు బయ్యాన్నగూడెం, సర్పంచ్ మరియు పెనుబల్లి మండలం, బంజర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు....

## గాదే శ్రీనివాస రెడ్డి త్యాగం మార్గదర్శనీయం
## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూల కంటి




మిర్యాలగూడ మార్చి 1 (లోకల్ గైడ్ తెలంగాణ )ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటమే మార్గమని ఆదర్శంగా నిలిచిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం నాడు శ్రీనివాస్ రెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద జరిగిన సభలో మాట్లాడి నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎర్రజెండాలతో ర్యాలీని శ్రీనివాస్ రెడ్డి స్తూపం వరకు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతు పేదలకు భూమి పంచాలనే న్యాయమైన డిమాండ్‌తో జరిగిన భూ పోరాటాల్లో భూస్వామ్య కాంగ్రెస్ గుండాల చేతిలో ప్రాణత్యాగం చేసిన గాదే శ్రీనివాసరెడ్డి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆయన చూపిన పోరాట మార్గంలో ముందుకు సాగాలన్నారు.భూమి హక్కులు, కార్మిక రైతుల హక్కుల సంక్షేమం కోసం సాగిన ఉద్యమాలు ప్రజా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయని అటువంటి పోరాట స్ఫూర్తి మార్గాన్ని మనకు చూపించిన గాదే శీనన్న నేటి యువతరానికి ఆదర్శమని వారు ఈ సందర్భంగా తెలిపారు . మిర్యాలగూడలో సిపిఎం పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజల ఎదురుకుంటున్న సమస్యలపై రాజులేని పోరాటాలు నిర్వహించి సంఘటిత శక్తిగా నిలవాలని వారు కోరారని వారు తెలిపారు.ఇదే సమయంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న పాలకవర్గాలపై రాజీలేని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం నిర్వహించాలని పేర్కొన్నారు.ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేదవారు నివసిస్తున్నటువంటి ఇండ్ల పై, భూములపై అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేస్తున్న దాడుల వంటి సమస్యలపై ప్రజలను చైతన్యపరచి, విస్తృత ఐక్యతతో ఉద్యమాలను చేపట్టాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు..గాదే శ్రీనివాసరెడ్డి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని,వర్గ పోరాటాలను,సామాజిక న్యాయం సాధన కోసం ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, గాదె శీనన్న సహ చారిని సిపిఎం సీనియర్ నాయకురాలు గాదే పద్మమ్మ వారి కుమారుడు గాదె ప్రభాకర్ రెడ్డి, సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, రొండి శ్రీను, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు పిల్లుట్ల సైదులు,పాదురి గోవర్ధన, కన్నకంటి రామకృష్ణ, కందుకూరి రమేష్ బాబు, కోడి రెక్క మల్లయ్య, వీరాచారి, పాల్వాయి రామ్ రెడ్డి, కరీం, దేశిరామ్, సైదా నాయక్, జగన్, క్రాంతి, వస్కులా సూర్యం,కరీమున్నిశ,తదితరులు పాల్గొన్నారు.


## రాముల బండలో ఘనంగా
## సీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు.

రథోత్సవంలో పాల్గొని గ్రామ ప్రజలను ఉత్సాహపరిచినమంత్రి కోమటిరెడ్డి.

గ్రామస్తులంతా ఏకమై వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం.

ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీ సీతారామచంద్రస్వామి ప్రార్థించిన.

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మార్చి 1.(లోకల్ గైడ్)నల్గొండ మండలం రాముల బండ గ్రామంలో శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గ్రామస్తులతో కలిసి రథోత్సవాన్ని లాగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచినారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామస్తులంతా ఏకమై వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని శ్రీ సీతా రామచంద్రస్వామిని ప్రార్థించినట్లు చెప్పారు.అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ , నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య , స్థానిక సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్ ప్రకాష్ రెడ్డి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం.




మిర్యాలగూడ మార్చి 1( లోకల్ గైడ్,తెలంగాణ)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడలో ఒకరోజు సభ్యత్వం సీతారాంపురంలో చేయడం జరిగింది ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మిర్యాలగూడ టూ టౌన్ కార్యదర్శి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ మహిళలను రెండో తరగతి పౌరురాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నారని మహిళలకు పని చేసే చోట భద్రత కల్పించాలని. అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు వన్ టౌన్ అధ్యక్షురాలు కొంపెల్లి కౌసల్య ఐద్వా నాయకు రాళ్లు గార్లపాటి దీప మమత భారతమ్మ పాల్గొన్నారు.

# మేం చిన్ననాడు చదువుకునేటప్పుడు బడిలో కులాల గురించి తెలియదు

అన్ని కులాల వాళ్లం ఒకే బడిలో చదువుకునేవాళ్లం.

మళ్లీ ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో కులాలకు అతీతంగా అందరూ కలిసి చదువుకోవచ్చు.

దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది.

ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు.



## మునుగోడు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు భూమి పూజ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి1. (లోకల్ గైడ్)మునుగోడులో ని దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, టీ జీ ఈ డబ్ల్యు ఐ డి సి ఎండి గణపతి రెడ్డి లతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భూమి పూజ చేశారు.. అనంతరం అందరితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూమునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శుభపరిణామం అన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి అన్నారు.వీటిలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు చదువుకోబోతున్నారు అన్నారు.మేము చిన్ననాటి చదువుకునేటప్పుడు కులాల గురించి తెలియదు అన్నారు. అన్ని కులాల అన్ని మతాలవారు ఒకే ప్రాంగణంలో చదువుకునేవాళ్లం, ఇప్పుడు ఇవి కూడా అలాంటి పాఠశాలే అన్నారు.ఈ పాఠశాలలో అన్ని కులాల వారు అన్ని మతాలవారు కలిసిమెలిసి చదువుకోవచ్చు అన్నారు.గత ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసింది,కొందరికి బర్లిచ్చారు కొందరికి గొర్లిచ్చారు కొందరికి చేప పిల్లలు ఇచ్చారు..కానీ నాణ్యమైన విద్యను అందించలేదు అని విమర్శించారు.విద్య వైద్యాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ,దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది అన్నారు.ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది ఉన్నారు.రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్కూలు నిర్మాణం పూర్తి అవుతుంది అన్నారు.గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింది అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 76 లక్షల ముప్పై ఐదువేల 115 మంది విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నారు అన్నారు. ప్రైవేట్ సెక్టార్ లో 44 లక్షల మంది విద్యార్థులు చదివితే ప్రభుత్వ సెక్టార్లో 24 లక్షల మంది చదువుతున్నారు అన్నారు.విద్య మొత్తం కార్పోరేట్ చేతిలోకి వెళ్ళిపోయింది, కనీసం 50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్లో చదివే అవకాశం రావాలి అవి,బడ్జెట్లో 10 నుండి 15% బడ్జెట్ కేటాయిస్తే సాధ్యమవుతుంది ,బడ్జెట్లో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి అన్నారు.మునుగోడు నియోజకవర్గంలో 330 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.. వీటిలో చదివే విద్యార్థుల సంఖ్య 9, 700 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు మునుగోడులో విద్యావ్యవస్థలో సమూల మైన మార్పులు తీసుకురావాల్సి ఉంది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలను పెంచాం ,విద్య విషయంలో రాబోయే రోజుల్లో చాలా చేయాల్సి ఉంది,హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదు అన్నారు. నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గం,ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉంది,మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అన్నారు.నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లా .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి శుభాభినందనలు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజ్ గోపాల్ రెడ్డి తనవంతు ప్రయత్నం చేస్తున్నారు అన్నారు.భవిష్యత్తులో పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించే ప్రయత్నం జరుగుతుంది ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి,అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు ఉన్నాయి,విద్యా వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి అన్నారు .విద్యా వైద్యాన్ని కార్పొరేట్ శక్తులు వ్యాపారంగా మార్చాయి అను విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నది ,నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల రావడం శుభ పరిణామం అన్నారు.

## ఐద్వా మహిళా సంఘంలో సభ్యులుగా చేరండి .

హక్కుల సాధనకై ఉద్యమించండి.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 1. (లోకల్ గైడ్).మహిళల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ఐద్వా మహిళా సంఘంలో సభ్యులుగా చేరాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఒకరోజు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు నల్లగొండ మండలం చందనపల్లి గ్రామంలో సభ్యత్వ చేర్పింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలకు పార్లమెంట్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పరిస్థితిపై మహిళలతో చర్చించారు. ఉపాధి కూలీలకు రోజుకు కేవలం రూ.30 మాత్రమే ఇవ్వడం అన్యాయమని విమర్శించారు. కనీసం రోజుకు రూ.300 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై రాష్ట్రవ్యాప్తంగా పనులను పరిశీలించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. మహిళలంతా ఐక్యమై తమ సమస్యల పరిష్కారానికి ఐద్వా ఆధ్వర్యంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ దేశంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలు ఉన్నప్పటికీ మహిళలను రెండవ పౌరురాలిగా చూస్తూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. మహిళలంతా సంఘటితమై ఈ దౌర్జన్యాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మద్యం, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువతీ యువకులు పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నల్లగొండ మండల కార్యదర్శి కొండా అనురాధ, జిల్లా కమిటీ సభ్యురాలు తంతెనపల్లి సైదమ్మ, మహిళా నాయకురాళ్లు ఉప్పుల సరోజన, విశ్వనాధుల లక్ష్మిదేవి, కొడదల లక్ష్మీదేవి, జంజరాల కొండమ్మ, దోమల పెళ్లి శోభ, పగిడి పాల కోటమ్మ, కొండ కవిత, కొల్లు సన్నమ్మ, అనసూర్య, తంతనపల్లి పూలమ్మ, స్వర్ణ, కొండ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఆటో ప్రయాణికుడిపై దొంగతనం

-ముగ్గురు అరెస్ట్, ఒకరు పరారీలో



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి వద్ద నుంచి బంగారు గొలుసు, మొబైల్ ఫోన్ దొంగిలించిన ఘటనలో పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసుల సమాచారం ప్రకారం, 2026 జనవరి 12 తెల్లవారుజామున సుమారు 1.30 గంటలకు మియాపూర్ నడిగడ్డ తండా సమీపంలో డి-మార్ట్ ఎదుట నుంచి ఇంటికి వెళ్లేందుకు బాధితుడు ఆటోలో ఎక్కాడు. ఆటోలో ఇప్పటికే ఓ గుర్తుతెలియని వ్యక్తి కూర్చున్నాడు. ప్రయాణ సమయంలో బాధితుడు నిద్రపోయాడు. ఇంటికి చేరుకుని దిగిన తరువాత తన 20 గ్రాముల బంగారు గొలుసు, ఐఫోన్ 12 మినీ మొబైల్ ఫోన్ కనిపించకపోవడంతో మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆటో డ్రైవర్ అంధుకూరి యోగి (20), సంపంగి మణికంఠ అలియాస్ నాని (25), ప్రబీన్ కుమార్ అలియాస్ చేది తదితరులను అదుపులోకి తీసుకున్నారు. సమద్ పరారీలో ఉన్నాడు. మరొక నిందితుడు ఇప్పటికే ఇతర కేసులో జైలులో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి 7 గ్రాముల కట్ చేసిన బంగారు గొలుసు భాగం, ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరుపరిచారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## మిడ్జిల్‌లో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

## ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయాన్ని అమరులకు అంకితం



మిడ్జిల్ మార్చి 1:(లోకల్ గైడ్ ):మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిడ్జిల్ మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితమని నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సారథ్యంలో మూడు దశాబ్దాలుగా సాగిన ఎస్సీ వర్గీకరణ సామాజిక ఉద్యమంలో జాతి కోసం ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. నేలరాలిన అమరుల త్యాగాల వల్లే నేడు ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజానికి అందుతున్నాయని పేర్కొన్నారు.మీరు రగిలించిన సమానత్వ జ్వాల నేడు విజయదీపంగా వెలుగుతోంది. మీ త్యాగం ఎప్పటికీ మరువలేనిది అంటూ అమరవీరులకు కన్నీటి నివాళులు అర్పించారు. ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ సాధన సామాజిక న్యాయ సమరంలో అమరులైన వారికి జోహార్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి టైగర్ జంగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు గణేష్ మాదిగ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బరిగెల దేవయ్య, గుడ్ల బాలయ్య, బరిగెల బుచ్చయ్య, సుకుమార్, మహేష్, వార్డు సభ్యులు పర్వతాలు, గోపాల్, తిరుపతి, లక్ష్మణ్ పవర్, అంజనేయులు, పోషయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం పోస్టర్ ఆవిష్కరణ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 1.( లోకల్ గైడ్)ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన చారిత్రాత్మక నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మార్చి 06న శిల్పకళ వేదిక నందు "మాదిగ ఉద్యోగుల సంఘం" ఆధ్వర్యంలో నిర్వహించనున్న " ఘన సన్మానం పోస్టర్" ని ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో ఆవిష్కరింపజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బొడ యాదయ్య,నకిరేకల్ ఆర్ డబ్లు ఎస్ డి ఈ ఆకారపు నర్సింహ,సెర్ప్ ఏ.పి.యం ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాషపాక చంద్రశేఖర్,ట్రాన్స్కో ఎంప్లాయిస్ బొజ్జ.సహదేవ్,కొప్పోలు రవి వర్మ,గద్దపాటి లక్ష్మణ్, సెర్ప్ సి సి తాటిపాముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లకు ఘన సన్మానం



నారాయణ పేట,మార్చి 1:(లోకల్ గైడ్)నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ భవన్ లో మున్సిపాలిటీ కి నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లను అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.9 వవార్డు కౌన్సిలర్ యు మహేష్ ,5వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర,,పదవ వార్డు కౌన్సిలర్ జయశ్రీ లను అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భం గా జిల్లా జాతర కమిటీ సభ్యులు ఈశ్వరమ్మ టి మాధవ్,చంటి చిన్ని కృష్ణ తదితరులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ఆ యా వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని జాతర కమిటీ తరపున సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ మమ్మల్ని సన్మానించిన జిల్లా జాతర కమిటీ కి ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలిపారు.మా వంతు ఏ అవసరమొచ్చిన సంఘా నికి అందుబాటులో ఉంటామ ని వారు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆజమ్మ, నాగమ్మ, హన్మంతు,గోపి పాండు, టి.హన్మంత్,అరుణ్, వెంకటేష్,నరసింహ,శివ,బాబు,తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

ఎస్పీ డాక్టర్ వినీత్.



నారాయణపేట మార్చి 1:(లోకల్ గైడ్)శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ మార్చ్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందు న జిల్లాలో పోలీసు అధికా రుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావే శాలు, ఊరేగింపులు, ధర్నా లు వంటి కార్యక్రమాలు, బహి రంగ సభలు, ప్రజలు గుమ్మి గుడి ఉండే విధంగా కార్య క్రమాలు నిర్వహించ డానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్ప వని తెలిపారు. ప్రజా జీవ నానికి ఇబ్బంది కలిగించేందు కు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలి పారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విష యాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమో దు చేయబడతాయని తెలి పారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాల న్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని సూచించారు.

## మన్యంలో 'మంచి' వైద్యం.. గిరిజనులకు కొండంత అండ!



ఖమ్మం: లోకల్ గైడ్:రూ. 10.70 కోట్లతో చర్ల జఎజ అప్‌గ్రేడేషన్.. 30 ఐ పడకల ఆసుపత్రికి మంత్రి పొంగులేటి భూమిపూజగిరిజన బిడ్డల ఆరోగ్యంపై రాజీ పడం..సిబ్బంది సమస్యలు తీర్చి.. సేవలు మెరుగుపరుస్తాం : మంత్రి భరోసా గిరిజన పల్లెలకు ఊరటనిచ్చేలా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను (జఎజ) రూ. 10.70 కోట్ల భారీ వ్యయంతో 30 పడకల అత్యాధునిక ఆసుపత్రిగా తీర్చిదిద్దే పనులకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంత గిరిజన బిడ్డలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా చర్ల హెల్త్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. "మన రాష్ట్రంలో వైద్య సేవలకు మంచి పేరుంది. వైద్య ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టర్ ద్వారా నా దృష్టికి తీసుకురండి, వాటిని పరిష్కరించి గిరిజనులకు మరింత మెరుగైన సేవలు అందేలా చూస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం ఆసుపత్రిలోని గిరిజన రోగులను మంత్రి పరామర్శించారు. వారికి అందుతున్న చికిత్స, మందుల సరఫరా గురించి ఆరా తీశారు. "మీకు తోడుగా ప్రభుత్వం ఉంది, ఆందోళన చెందకండి" అంటూ గిరిజన బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పీఓ బి. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## మద్యం సేవించి పట్టుబడ్డ 11 మంది పై కేసులు నమోదు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు -

రాజశేఖర్ రాజు మిర్యాలగూడ డిఎస్పీ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 1. (లోకల్ గైడ్)నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో విస్తృత డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడ్డాయి.మాడుగులపల్లి టోల్ ప్లాజా వద్ద మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గత 24 గంటలుగా ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ రూరల్ సీఐతో పాటు నలుగురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమన్వయంతో భారీ వాహనాలు అయిన లారీలు, కంటైనర్లు, ట్రక్కులను లక్ష్యంగా చేసుకుని డ్రైవర్లకు బ్రెతలైజర్ పరీక్షలు నిర్వహించారు.మొత్తం 3,150 మంది డ్రైవర్లను తనిఖీ చేయగా, వారిలో 11 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, వారి వాహనాలను సీజ్ చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా డిఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం కోసం జిల్లాలో నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.భారీ వాహనాల డ్రైవర్లు దీర్ఘకాల ప్రయాణాలు చేసే సమయంలో మద్యం సేవించడం ప్రమాదాలకు దారితీస్తుందని, ఇది చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో రోడ్డు భద్రత పట్ల పోలీసులు కట్టుబడి ఉన్నారని, వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## బీసీ సదస్సుకు హాజరైన ప్రొఫెసర్ కోదండరాం



ఖమ్మం :లోకల్ గైడ్ : ఖమ్మం : తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని స్థానిక టీటీడీసీ భవన్లో జరిగిన బీసీ సదస్సుకు తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వారితో పాటు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ కూడా హాజరయ్యారు . ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ అనేది న్యాయమైన డిమాండ్ అని ఎక్కువ జనాభా కలిగి వెనుకబడినటువంటి బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా , సామాజికంగా , రాజకీయంగా , అభివృద్ధి చెందటానికి బీసీ రిజర్వేషన్ అనేది దోహదపడుతుందని అన్నారు . భారత రాజ్యాంగం ప్రతిపాదించినటువంటి ప్రజాస్వామ్యం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం కానీ మెజారిటీగా ఉన్న వర్గాలు సామాజిక ఆర్థిక రంగాలలో పేర్కొని పోయిన అసమానతల కారణంగా ఇప్పటికీ చట్టసభల్లో పాలనలో న్యాయ



సమ్మతమైన ప్రాతినిధ్యాన్ని పొందలేకపోయారని ఈ అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను రాజ్యాంగం పాలకులకు ఇచ్చిందని గుర్తు చేశారు . కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ను 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు . సమావేశ అనంతరం భూదాన్ భూమిని పరిశీలించటం జరిగింది . భూదాన్ బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు . సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ప్రతి వ్యక్తికి సొంత ఇల్లు అనేది స్వేచ్ఛ హక్కు అని ఆ హక్కును హరించే అధికారం ఎవరికి లేదని ప్రభుత్వ అధికారులు భూదాన్ బాధితులను సమాచారం లేకుండా అకస్మాత్తుగా ఖాళీ చేయించడం అనేది సరైనది కాదని భూదాన్ బాధితుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తో కలిసి చర్చిస్తానని భూదాన్ బాధితులకు హామీ ఇచ్చారు . భూధాన్ సమస్యపై కలసి వచ్చే శక్తులను మరియు బాధితులను కలుపుకొని జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ భూధాన్ సమస్యపై విధి విధానాలను సేకరించిన తర్వాత అందరూ కలిసి ముఖ్యమంత్రి ని కలిసి మెమొరండం ఇద్దామని ఆ కమిటీ బాధ్యతలను జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ , ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి , ముందుండి ఈ సమస్యపై పోరాడి భూదాన్ బాధితులకు అండగా ఉండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు కూరపాటి రంగరాజు , తెలంగాణ జన సమితి చిర్ర రవి , పార్టీ సీనియర్ నాయకులు నూనె భాస్కరరావు , ఫీట్ల స్వర్ణకుమార్ , షేక్ మహబూబ్ పాషా, కళాకారులు గాయకులు షేక్ ఫక్రుద్దీన్ , పమ్మి రవి , అడ్వకేట్ నజీమా , లోడంగి సత్యనారాయణ , నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ , దేవల్ల నాగేశ్వరరావు , బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాషా , సంతోష్ , ముల్లంగి పద్మ, లక్ష్మణాచారి , జానీ బేగం , పోలూరి రాము , బీసీ సంఘాల నాయకులు మరియు వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు .

## ఎస్సీ వర్గీకరణ అమరులకు ఘన నివాళి



సత్తుపల్లి, మార్చి 1 (ప్రతినిధి):లోకల్ గైడ్ :ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ సత్తుపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం అమరులైన పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, బారటి ముదిగ, సతీష్ ముదిగలను ప్రత్యేకంగా స్మరించారు. వారి త్యాగాలు సామాజిక న్యాయం సాధనలో చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో గొల్లమందల ముత్తారావు (ఎమ్మార్పీఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి), నల్లంటి అశోక్ (సత్తుపల్లి మండలం అధ్యక్షులు), గద్దల దేవయ్య (సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు), గోలమూడి మహేష్ మాదిగ (మండల సీనియర్ నాయకులు), కలపాల ఆశోక్ మాదిగ, దువ్వారి రమేష్ మాదిగ (మండలం ఉపాధ్యక్షులు), ఐనంపూడి ప్రభాకర్ మాదిగ (పట్టణ అధ్యక్షులు), ఇడుపులపాటి వెంకటేశ్వరరావు (ఎంఈఎఫ్ మండల నాయకులు), సాదు జానకిరాం సిద్దారం (మాజీ సర్పంచ్), తగరం మేరి మాదిగ (మహిళ మండల అధ్యక్షురాలు), వంగూరి సుగుణ (వితంతువు సంఘం మండల అధ్యక్షురాలు), నడ్డి ఆనంద్ రావు మాదిగ (మాజీ కౌన్సిలర్), గద్దల రామకృష్ణ, తడికమళ్ళ సురేష్, తడికమళ్ళ అర్జున్ రావు, సుందరమ్మ, నాగమణి, దుర్గా, సుజాత, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ : ఫిబ్రవరి 1 : సింగరేణి మండల కేంద్రంలో సినిమా హాల్ సెంటర్ ఎం ఆర్ పీ ఎస్ గద్దె వద్ద ఆదివారం ఎస్ సీ వర్గీకరణ పోరులో పశువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్ అర్పించడం జరిగింది. కార్యక్రమం గ్రామ శాఖ అధ్యక్షులు ఆదెర్ల రామారావు, కుల పెద్ద ఆదేర్ల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు హాజరై అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరులో పశువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ వారి ప్రాణ త్యాగం వృధా కాకుండా ఎస్సీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరారు. అమరవీరుల త్యాగం వృధా కాదని వారి ప్రాణ త్యాగాలు గుర్తుంచుకొని ఎస్సీ వర్గీకరణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాగేంద్రబాబు, కుల పెద్ద ఆదేర్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రామారావు, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఆదేర్ల ఉపేందర్, గజ్జల శ్రీను, అంజయ్య, ప్రసాద్, సాంబ, మహిళ నాయకురాలు అరుణ, గురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కష్టర్జీతం రైతులకే దక్కాలి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 1 : రైతులు పండించిన పంటను రైతులే కొట్టుకునే విధంగా అధికారులను ఆదేశించాలని రైతులతో కలిసి తమ ఆవేదనను వైరా ఎమ్మెల్యేకు తమ గోడును తెలుపుకున్నారు.ఆదివారం చీమలపాడు సర్పంచ్ మాలోత్ లలిత బావ్ సింగ్,రైతులతో కలిసి వైరా ఎమ్మెల్యే తో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో రైతులు పండించిన పంటను రైతులే కొట్టుకునే విధంగా అనుమతిని ఇప్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులను పిలిపించి సమస్య తెలుసుకొని కలెక్టర్ తో సంప్రదించి సమస్యను పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారన్నారు.అలాగే సామరస్యంగా కాలువ పనులు అడ్డుకోకుండా రైతులు సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బచ్చలి వెంకటేశ్వర్లు, మాలోత్ స్వామి,గుజ్జర్లపూడి సైదులు,పాటి రాంబాబు,పాటి రామయ్య, గుజ్జర్లపూడి జాను,పాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ప్రజాబంధువు గా బడుగు బలహీన వర్గాలకు అండగా మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.



ఖమ్మం :లోకల్ గైడ్ : పీడిత ప్రజల నాయకులు, పేదల పక్షపాతి స్వర్గీయ క్రీ. శే. పల్లా జాన్ రాములు, కుమారుడు ప్రముఖ సమాజ సేవకులు, యువ నాయకులు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో "ఉచిత మెగా కంటి వైద్య శిబిరం" మరియు "రక్తదాన శిబిరానికి" భారీ స్పందన తో విజయవంతమైంది ఖమ్మం ప్రముఖ మిషన్ హాస్పిటల్ ప్రాంగణం లో పల్లా కిరణ్ గారిచే నిర్వహించబడిన "ఉచిత మెగా కంటి వైద్య శిబిరము"



మరియు రక్తదాన శిబిరం భారీగా విజయవంతమైంది. ఈ శిబిరానికి సుమారు 1000 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలు పాల్గొని, నిపుణులైన డాక్టర్ల తో వైద్యం చేయించుకున్నారు. వీరికి ఉచితంగా కంటికి సంబంధించిన మందులు మరియు కళ్ళజోళ్ళు పల్లా కిరణ్ ఉచితంగా అందజేశారు. పల్లా కిరణ్ పిలుపుతో పెద్దఎత్తున దాతలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం లో దాతలు ఇచ్చిన రక్త యూనిట్స్ ని సేకరించి, నిరుపేదలకు ఉపయోగపడే విధంగా పల్లా కిరణ్ గవర్నమెంట్ హాస్పిటల్ కి అందజేశారు. ఈ మెగా కంటి వైద్య శిబిరానికి "వాసన్ ఐ కేర్" నుంచి నిపుణులైన వైద్యులు, సిబ్బంది వారి సేవలను అందించారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

## యం పి చామల కిరణ్ కుమార్ రెడ్డికి జనగామ సమస్యలు కనపడవా జనగామ జిల్లా జె ఏ సి కన్వీనర్ మంగళంపల్లి రాజు



జనగామ టౌన్ (లోకల్ గైడ్):-జాతీయ రహదారి నిర్మాణంలో ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి నష్టపరిహారం చెల్లించినంకనే పనులు చేపట్టాలి జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు డిమాండ్. జనగామ నుండి దుద్దెడ వరకు నిర్మాణం చేపడుతున్న జాతీయ రహదారి



365 బి జనగామ పట్టణంలో ప్లాట్లు కోల్పోతున్న ఫ్లాట్ యజమానులకు నష్టపరిహారం ఇవ్వకుండా పనులు చేపట్టడం దారుణమని వెంటనే నష్టపరిహారం చెల్లించి బాధిత యజమానులను ఆదుకోవాలని లేకుంటే రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు. జాతీయ రహదారి నిర్మాణంలో జనగామ పట్టణంలోని ఏకశిల గడ్డకు ప్లాట్లు కోల్పోతున్న ప్లాటు యజమానులు చేపట్టిన రిలే దీక్షలు నేటికీ అరవ రోజుకు చేరుకున్నాయి.ఈ దీక్షలను జనగామ జిల్లా జేఏసీ చైర్మన్ మంగళంపల్లి రాజు ప్రారంభించి మాట్లాడుతు జనగామ ప్రజల సమస్యల కోసం ఎంపీ వెంటనే స్పందించాలని, రోడ్డు వేయడం అభివృద్ధి అయినప్పటికీని రోడ్డు నిర్మాణంలో జాగ కోల్పోతున్న వారికి అన్యాయం జరిగితే ఇదేమి అభివృద్ధి అని ప్రశ్నించారు. నష్టపరిహారం అందించే దాంట్లో అధికారులు అలసత్వం వహించడం సరైన పద్ధతి కాదని చిన్నచిన్న కారణాలతో ప్లాట్ కోల్పోతున్న యజమానులను ఇబ్బంది పెట్టకుండా తక్షణం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు... ఈకార్యక్రమంలో జగన్మోహన్,శ్యాంసుందర్,వెలంగిని,ఏనుగుల సునీత, తీగుళ్ల అండాలు ,రవీందర్ రెడ్డి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు..

## రైతుల కస్టార్జితం రైతులకే దక్కాలి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ : రైతులు పండించిన పంటను రైతులే కొట్టుకునే విధంగా అధికారులను ఆదేశించాలని రైతులతో కలిసి తమ ఆవేదనను వైరా ఎమ్మెల్యేకు తమ గోడును తెలుపుకున్నారు.ఆదివారం చీమలపాడు సర్పంచ్ మాలోత్ లలిత బావ్ సింగ్,రైతులతో కలిసి వైరా ఎమ్మెల్యే తో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో రైతులు పండించిన పంటను రైతులే కొట్టుకునే విధంగా అనుమతిని ఇప్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులను పిలిపించి సమస్య తెలుసుకొని కలెక్టర్ తో సంప్రదించి సమస్యను పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారన్నారు.అలాగే సామరస్యంగా కాలువ పనులు అడ్డుకోకుండా రైతులు సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బచ్చలి వెంకటేశ్వర్లు, మాలోత్ స్వామి,గుజ్జర్లపూడి సైదులు,పాటి రాంబాబు,పాటి రామయ్య, గుజ్జర్లపూడి జాను,పాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ పాద క్షేత్రం అధ్యక్షుడుగా చిత్తయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శిగా సింగం పవన్ కుమార్ ఎన్నిక



మేడ్చల్ జిల్లా, మూడు చింతలపల్లి : లోకల్ గైడ్ :మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ పరిధిలోని రాములగుట్ట ప్రాంగణంలో ఆదివారం రాములగుట్ట కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శ్రీరాములగుట్ట ప్రస్తుత కమిటీ పదవికాలం ముగియడంతో ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించగా 25 వేలు డిపాజిట్ చెల్లించి, ఆరుగురు పోటీపడగా డ్రా పద్ధతిలో ఎన్నిక నిర్వహించారు. కౌన్సిలర్ భర్త చిన్నలచ్చ శ్రీనివాస్ చేత డ్రా తీయించగా డ్రాలో చిత్తయ్య గౌడ్ పేరు వెళ్లడంతో అయనను అధ్యక్షునిగా ప్రకటించారు. అనంతరం మిగతా పదవులకు జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా మాడబోయిన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సింగం పవన్ కుమార్, కోశాధికారిగా లగిశెట్టి అరుణ్, సంయుక్త కార్యదర్శిగా తోట ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వాహకులుగా తమ్మలి నాగరాజు పంతులు వ్యవహారించారు. నూతనంగా ఎన్నికైన కమిటీని గ్రామ పెద్దలు, యువకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సింగం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మాజీ ఉపసర్పంచులు కటికెల వైద్యనాథ్, మాడబోయిన రామకృష్ణ , పెద్దలు సింగం జైహింద్, బండి జగన్నాధం, క్యాతం మధుక్రిష్ణ, కిసరి నర్సిములు, కటికెల వెంకటస్వామి, యువ నాయకులు బండి రవీందర్, శంకర్, బాలేష్, గోపి, సాయి శ్రీనివాసచారి, శ్రీశైలం, కరుణాకర్, వంశీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో మునిసిపల్ దగ్గర అంబేద్కర్ విగ్రహం ముందుగల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గౌరవ



లోకల్ గైడ్ : శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలతో మాదిగల అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పిస్తూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం వీరాా అధినేత మందకృష్ణ గారి నాయకత్వం లో మూడు శతాబ్ద కాలంలో పాటు కొనసాగిన ఉద్యమములో ప్రాణాలు అర్పించిన దండోరా ముద్దుబిడ్డలను స్మరించుకుందాం ఆశయమైన ఎస్సీ వర్గీకరణను నేడు మాదిగ జాతి పొందుతున్న సందర్భంలో మాదిగ అమరవీరులు త్యాగాలను సాటి చెప్పుదాం వారి జ్ఞాపకాలను స్మరించుకుందాం ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కమిటీ సీనియర్ నాయకులు కోతోల్లా యాదగిరి మాది గా సత్తి గారి లక్ష్మి కొత్తూరు సాయిలు సారంపల్లి దామని భూపతి బట్ట వెంకట్ రాములు రామారెడ్డి మండల ఉపాధ్యక్షులు కాస్త్రారి శైలేష్ సూరంపల్లి వాసు రేణుక రాజంపేట తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పోరాటాలు కొన సాగిస్తాం పార్టీ విస్తరణ బలోపేతం ధ్యేయంగా పనిచేద్దాం



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా : నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం మరియు మండల కార్యదర్శుల సమావేశం నేడు సిపిఐ జిల్లా కార్యాలయం లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రజా పోరాటాలు కొనసాగిస్తాము అన్నారు జిల్లావ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం వారికి అండగా ఉంటూ సిపిఐ తమ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ ప్రజల పండగ నిలవాలన్నారు ఒకవైపు పార్టీ విస్తరణ మరియు బలోపేతం దేయంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు మహబూబాబాద్ జిల్లాలో రైతాంగం కోసం వ్యవసాయ కూలీల కోసం కార్మికుల కోసం విద్యార్థుల కోసం ఉద్యోగుల కోసం తమ పోరాటాలు కొనసాగిస్తామన్నారు మానుకోట ప్రాంతంలో సిపిఐ చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు సిపిఐ కౌన్సిలర్లకు ఘన సన్మానం ఈ సందర్భంగా ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో మూడు వార్డుల్లో విజయం సాధించిన 33 వ వార్డులో బి అజయ్ సారధి రెడ్డి 18 వ వార్డులో రేశపల్లి నవీన్ 25వ వార్డులో నర్రా సంధ్యా శ్రావణ్ లు విజయం సాధించగా జిల్లా పార్టీ తరఫున ఘనంగా అభినందించి శాలువాలు కప్పి బొకేలు అందించి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి కట్టెబోయిన శ్రీనివాస్ మరియు పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న నెల్లూరి నాగేశ్వరరావు తండా సందీప్ బైస స్వామి జంపాల వెంకన్న సారిక శ్రీనివాస్ బందు మహేందర్ మారగాని బాలకృష్ణ జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

### హాజరైన మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి బండలగుడు పోటీకి రూ. లక్ష విరాళం



మిడ్జిల్ మార్చి 1: (లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం వేముల గ్రామంలోని శ్రీ శివాంజనేయ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలు దేవాలయ 30వ వార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా విశేష భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి హాజరై, శ్రీ శివపార్వతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారుప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే బండలగుడు పోటీకి ఈ ఏడాది కూడా రూ. 1 లక్ష నగదు బహుమతిని లక్ష్మారెడ్డి అందజేశారు. గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. ఆయన సేవలను గుర్తించి దేవాలయ కమిటీ తరఫున శాలువాతో సన్మానం చేసి, స్మారక షీల్డ్ అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, దేవాలయ అభివృద్ధికి లక్ష్మారెడ్డి చేస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు.భక్తుల 'హర హర మహాదేవ' నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ మిడ్జిల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు యాదవ్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి సోషల్



మీడియా మండల అధ్యక్షుడు మంద భీమ్ రాజ్ సర్పంచ్ అంజమ్మ బిఆర్ఎస్ పార్టీ మిడ్జిల్ మండల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త పీ ఆర్ సీ ఇవ్వకుండా అడ్డు కోవడమే విద్యా కమిషన్ రిపోర్ట్ ఉద్దేశమని మండిపడ్డ పీ వై ఎల్

### 18 సబ్జెక్ట్ కులు ఎలా బోధిస్తారో సలహా ఇవ్వండి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ : కారేపల్లి మండలకేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ( పీ వై ఎల్) తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అకునూరి మురళి చైర్మన్, విద్యా కమిషన్ గారు నివేదించిన రిపోర్ట్ ను పరిశీలిస్తే ఉద్యోగ ఉపాధ్యాయులను అవమానించినట్టుగా ఉందని మండిపడ్డారు. వాస్తవ వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వ ఉపాధ్యాయుల జీతాలపై, ఉపాధ్యాయ అర్హత లపై అశాస్త్రీయమైన నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడాన్ని తప్పుబట్టారు. అవునూరి మురళి మీద అపారమైన గౌరవం ఉండేది , ఇప్పటికే ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్ లేక మండల, జిల్లా స్థాయి పర్యవేక్షణ పోస్టు లన్నీ ఖాళీగా ఉండి ఇంచార్జ్ తో నడుస్తున్నాయి. ఒక వైపు డి ఈ ఓ ఆఫీసు లో 5 నుండి ఆరు గురు ఉపాధ్యాయులు ఫారిన్ సర్వీస్ మీద డిప్యుటేషన్ దానికి తోడు ఈ మధ్య కాలంలో ప్రతి పాఠశాలలో ప్యానెల్ ఇన్స్పెక్షన్ పేరిట జిల్లాకు సుమారు 50 మందిని పూర్తి స్థాయిలో డిప్యుటేషన్ ఇచ్చి పాఠశాలకు దూరం చేయడం వంటివి చేస్తున్నారు. ఇలా రెగ్యులర్ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపడంలో ఉద్దేశం ఏంటిది.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1700 మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ మీద ఉంటే పేద విద్యార్థులకు చదువు ఎలా వస్తుందని మండి పడ్డారు.దేశంలో గాని, రాష్ట్రంలో గానీ ఏ పిల్లవాడు చదువుకు దూరం కావద్దు ప్రతి ఒక్క పిల్లవాడు చదువు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ఒక కిలో మీటర్ పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు ఉద్దేశం. ఉద్దేశం చాలా మంచిది కానీ చిన్న చిన్న ఆవాస ప్రాంతాలు అవ్వడం ఇద్దరూ పిల్లలు చాలు అనే నినాదంతో తల్లిదండ్రులు. ఈ కారణం వలన విద్యార్థులు తగ్గిపోవడం, విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తి పడిపోవడం జరుగుతుందని వాపోయారు. కానీ చదువు చెప్పకపోవడం వలన పిల్లలు లేరనే నెపం నెట్టిన భరించామని తెలిపారు.ఈ కారణంగా రాష్ట్రంలో వేల ప్రాథమిక పాఠశాలలో ఒక్కరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులే పనిచేస్తుండడం గమనార్హమని చెప్పారు. వాస్తవానికి ఉన్న ఒక్కరు లేదా ఇద్దరూ ఉపాధ్యాయులు ఐదు తరగతులకు గాను 18 సబ్జెక్టు లు ఎలా బోధిస్తారో సలహా ఇవ్వండని, విద్యా బోధన ఎలా మెరుగు అవుతుందో చెప్పండని చెప్పుకొచ్చారు. సమాజం కార్పొరేట్ మాయలో పడి తల్లిదండ్రుల ఆలోచన సరళి రోజు రోజుకు మార్పు వచ్చి మనకు తిండి లేకపోయినా పర్వాలేదు.అసలే ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలను బాగా చదివించాలని అది కూడా దేశంలో టాప్ కాలేజ్ లు ఐ ఐ టీ , ఏ ఐ ఎం ఎస్ , డిఫెన్స్ వంటి కాలేజీ లలో చదివించాలని చూస్తుంటే మన ప్రభుత్వ పాఠశాలలో ఒక వైపు డిప్యూటేషన్ వ్యవస్థ వలన పర్యవేక్షణ లోపం, మరో వైపు ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు బోధించాల్సింది 18 సబ్జెక్టులు!ఐ ఐ టీ , నీట్ , ఎన్ డీ ఏ సిలబస్ కు తగ్గట్టు పాఠ్య పుస్తకాలు లేకపోవడం వంటి వాటి మీద నివేదిక ఇవ్వాల్సింది పోయి ఉపాధ్యాయుల సాలరీ మీద నివేదిక ఇవ్వడం విడ్డూరం ఉందని మండిపడ్డారు. జీతాలు (సాలరీ) అనేది ప్రస్తుతం ఉన్న నిత్య అవసర ధరలకు, జీవన ప్రమాణాలకు అనుగుణంగా ఇచ్చేది. ఇప్పుడున్న పరిస్థితుల్లో జీవన ప్రమాణలకు తట్టుకునే పరిస్థితిలో ఉద్యోగస్తులు లేరని అన్నారు. వేతన జీవుడు నెల చివర వస్తే జేబులో చిల్లి గవ్వ ఉండట్లేదని వాపోయారు. వాస్తవానికి నివేదిక ఇచ్చే ముందు వస్తే మోస్ట్ సీనియర్ ఉపాధ్యాయుల నుండి లేదా ఉపాధ్యాయ సంఘ నాయకుల నుండి సలహా సూచనలను కూడా పరిగణలోకి తీసుకొని ఉంటే బాగుండేదని అన్నారు. ఇంచార్జి వ్యవస్థ వలన పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో ఉపాధ్యాయులలో కొంత చిత్తశుద్ధి కొరవడిన విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం. ప్రభుత్వ పాఠశాలలు బాగుపడాలంటే యఫ్ ఆర్ ఎస్ అవసరం ఉందని ఉపాధ్యాయుల హాజరు శాతం పెరిగిందని నివేదిస్తే అన్ని ఉపాధ్యాయ సంఘాలు స్వాగతించాయి . ప్రభుత్వ పాఠశాలలో చదివేది ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ పేద పిల్లలే. యఫ్ ఆర్ సీ వలన హాజరు శాతం పెరిగిందని చెప్పుకొచ్చారు .యఫ్ ఆర్ సీ లో కూడా కొంత వెసులుబాటు ఇవ్వాలని కోరారు. అక్క దక్కడ వ్యక్తిగత ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు ఉన్న ఉపాధ్యాయలు ఇన్ టైమ్ లో యఫ్ ఆర్ సీ దిగాలనే తొందర్లో ప్రమాద బారిన పడుతున్నారని అన్నారు. ఏది ఏమైనపట్టికీ ఈ మధ్య కాలంలో ఏ ప్రభుత్వం వచ్చిన ఉపాధ్యాయుల మీద పడి ఏడవడం పరిపాటి అయ్యిందని అన్నారు. గత కొత్త కాలంగా ఇటు ప్రభుత్వాలు, అటు అధికారులకు గొప్పలకు వెళ్లి కొత్త కొత్త పాలసీ తెచ్చి మండల, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశమో ఏంటో తెలియదని అన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేయడం మండల, జిల్లా, ప్రభుత్వ పాఠశాలలో బాగా చదివే విద్యార్థులు ఎంట్రన్స్ ద్వారా ఆయా గురుకులల్లో అడ్మిషన్ తీసుకొని వెళ్లిపోవడం, మండల, జిల్లా, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం సహజమని అన్నారు.ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం తెలంగాణ స్కూల్ పేరిట ప్రతి నియోజక వర్గానికి ఒకటి ఇవ్వడం చేస్తున్నారు. ఈ పాఠశాలలో అడ్మిషన్ లు కూడా మండల, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాల నుండే పోవాలని అన్నారు. పేద విద్యార్థుల కోసం ఇలాంటి పాఠశాలల ఏర్పాటు ఉద్దేశం మంచిదే కానీ ప్రభుత్వ ఉపాధ్యాయుల వైపు నుండి కూడా ఇబ్బందులు చూడాలన్నారు.ప్రైవేట్ కార్పొరేట్, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ కావడం వలన చాలా మంది పేద విద్యార్థులు రాత పరీక్షల ద్వారా ఆ స్కూల్ లో అడ్మిషన్ తీసుకోవడం వలన మండల, జిల్లా పరిషత్ స్కూల్ లో విద్యార్థుల సంఖ్య తగ్గిన, ఎటువంటి ఇబ్బందులు ఉన్న తట్టుకొని విద్యా బోధన చేస్తుంటే చేస్తుంటే ఉపాధ్యాయుల మీద ఏడుపు కరెక్ట్ కాదని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల విద్యా అర్హత ఎం ఎస్ ఇ. బి ఇ డీ కావాలని నివేదించడం కరెక్ట్ కాదని అన్నారు. ఎన్ సీ ఆర్ టీ లేదా ఎన్ సీ టీ ఇ నార్మ్స్ చూడకుండా వాస్తవ వాస్తవాలు తెలుసుకోకుండా నివేదిక ఇవ్వడం సరికాదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పీ వై ఎల్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది అనీ తెలియజేసినాడు.45% ఫిట్మెంట్ తో పీ ఆర్ సీ ని వెంటనే ఇవ్వాలి, విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తి పేరిట జీవో 25 ప్రకారం హేతుబద్ధీకరణ చేస్తే విద్యార్థుల చదువు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని, ఆయా ప్రాథమిక పాఠశాలలో ఇప్పటికే ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు 18 సబ్జెక్టు లు బోధించడం కష్టతరం.విద్యార్థుల సంఖ్య తో సంబంధం లేకుండా కచ్చితంగా ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని, 1 నుండి 30 లోపు రెండు పోస్టు ఇవ్వాలని, 30 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు మూడో పోస్టు ఇవ్వాలని, 60 కంటే ఎక్కువ ఉంటే నాలుగో పోస్టు, 80 కంటే ఎక్కువ ఉంటే ఐదో పోస్టు ఇవ్వాలని, 100 కంటే ఎక్కువ ఉంటే 6 పోస్ట్ ఇవ్వాలని, డీ ఏ , మెడికల్ , రిటైర్మెంట్ బెనిఫిట్స్ , అనేక రకాల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న పండిట్, పి ఈ టి పోస్ట్ అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి కేజీబీవీ, గురుకులాలు , ఎం ఆర్ సీ , కాంప్లెక్స్ , ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్ ను రెగ్యులరైజ్ చేయాలని, సీ పీ ఎస్, యు పీ ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ పీ ఎస్ ) తీసుకురావాలని, ఎన్ సీ టీ ఇ నార్మ్స్ ప్రకారం 2008 డీ ఎస్ ఇ ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఎవరైతే ఉపాధ్యాయ పదోన్నతులు తీసుకోబోతున్నారో వారు తప్పనిసరిగా టెట్ క్వాలిఫై కావాలని, ప్యానెల్ ఇన్స్పెక్షన్ పేరిట ఎంపిక చేసి ఉపాధ్యాయులను పాఠశాల దూరం చెయ్యోదని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక పీ ఎస్ హెడ్ మాస్టారు పోస్ట్ ఇవ్వాలి అనీ డిమాండ్ చేసినారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం

### టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా లోకల్ గైడ్ : లింగంపేట్ మండలం శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన చాకలి శివకుమార్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థి పరీక్షల పట్ల భయంతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఏదైనా పరీక్ష ఫెయిల్ అయిన మరొకసారి రాసుకునే అవకాశం ఉన్నదని ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు తెలియజేశారు.ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని విడనాడి ధైర్యంతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు.పరీక్షలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కళాశాల అధ్యాపకులను,తల్లిదండ్రులను సంప్రదించాలని,అంతేకాని ఆత్మహత్యలు చేసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని అన్నారు.

## పేద ప్రజల ఇండ్లను కూల్చాడమే ప్రభుత్వం లక్ష్యంనా

### -అఖిలపక్షాల పార్టీలా నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 1 : కారేపల్లి మండల కేంద్రంలో అఖిలపక్షాల పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దానం చేసి నిరసన తెలియజేయడం జరిగింది.అఖిలపక్ష పార్టీల జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, వై. ప్రకాష్, కే.నరేంద్ర, జీ. తేజ నాయక్, డి. సక్రు, చందు నాయక్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలోని వెలుగుమట్ల గ్రామంలో గత పది సంవత్సరాల క్రితం ఎస్ టి ఎస్ సి బిసి మైనార్టీ వర్గాలకు చెందిన రెక్కాడితే డొక్కాడని అన్ని వర్గాలకు చెందిన పేద ప్రజలు కాయకష్టం చేసి లక్షలాది రూపాయలు అప్పులు చేసి భూములు అమ్ముకొని ఇండ్ల నిర్మాణం 600 కుటుంబాలతో దాదాపు రెండు వేల మందికి పైగా అక్కడనే జీవనం కొనసాగిస్తున్నా రని ది. 24 రెండు 2024న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లా మంత్రులు తుమ్మల, పొంగులేటి సారధ్యంలో తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో దాదాపు రెండు వేల మంది పోలీసు బలగాలతో నైజాం రజాకార్లను మరిపించే విధంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఎలాంటి ముందస్తు శ్రీహెచ్చరికలు గాని నోటీసులు గాని ఇవ్వకుండా కనీసం ఇంట్లో ఉన్న సామాగ్రిని పిల్లలశ్రీ చదువుకునే పుస్తకాలను కూడా తీసుకుని ఇవ్వకుండా మహిళలను చిన్నపిల్లలనుశ్రీ శ్రీవృద్ధులను ఇంట్లో నుండి బయటకు లాగిపడేసినారు. లోకాళ్ల వెళ్ళ పడి బ్రతిమిలాడిన కనికరం చూయించలేదు యుద్ధాన్ని తలపించే విధంగా ఇండ్లను పూర్తిగా నేలమట్టం చేసేసారు. వీరికి మద్దతుగా నిలబడిన ఉద్యమకారులను అఖిలపక్ష నాయకులను అక్రమ అరెస్టులు పెట్టి కేసులు బనాయించినారు. దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు పొంగిలేటి, తుమ్మల బాధ్యత వహించవలసి ఉంటుందని దీనికి బాధ్యులైన మంత్రులపై ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని వెలుగుమట్ల ప్రాంతంలో బాధితులందరికీ ఇళ్లస్థలాలతోపాటు డబల్ బెడ్ రూములు నిర్మాణం చేసి ఇవ్వాలనినిర్వాసితులైన కుటుంబాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని యుద్ధ ప్రాతిపద కాన ప్రతి కుటుంబానికి వెంటనే లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేసినారు. అదేవిధంగా ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు ప్రభుత్వమే వీరికి వసతి ఆహార సౌకర్యాలు కల్పించాలనిఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల బాధిత కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి ఆందోళనలు ఉదృతం చేయవలసి వస్తుందని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టి. కృష్ణ, బి. వీరు, రాయుడు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత, రైతు, కళాకారులకు వందనం

## ప్రపంచ రికార్డుల వేదికగా ఏబీసీ ఫౌండేషన్ సన్మానాలు

### ఏబీసీ ఫౌండేషన్ గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు లయన్ కె.వి.రమణారావు







కుత్బుల్లాపూర్ మార్చి 01 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఏబీసీ ఫౌండేషన్ గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు లయన్ కె.వి.రమణారావు సమన్వయంతో, ఐ ఎస్ ఓ సర్టిఫికేట్ & ప్రపంచ రికార్డుల గ్రహీత "యువత, రైతు, కళాకారులకు వందనం అవార్డ్స్" కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ప్రముఖ బుల్లితెర నటి భవనం జ్యోతి రెడ్డికు దామోదర గుప్తా కోలేటి ప్రత్యేక సన్మానం చేశారు. వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన యువత, రైతులు, కళాకారులుకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ వేడుకలో సాంస్కృతిక ప్రదర్శనలు, కూచిపూడి నృత్యాలు, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో శ్రీమతి ఛాయ చంద్రిక (శ్రీ మాథంగి నాట్యాలయం, కూచిపూడి డాన్స్), స్వీటీ మీనాక్షి (కూచిపూడి కళా నిలయం, హైదరాబాద్) వంటి కళామణులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొన్న ప్రతిభావంతుల ప్రదర్శనలు మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో నమోదు చేయబడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి భారత్ సంస్కృతిక టీవీ, దేవాలయం టీవీ, సంస్కృతిక టీవీ మాధ్యమ భాగస్వామ్య మద్దతు అందించాయి.సంస్థ తరఫున రమణారావు మాట్లాడుతూ, "సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి రంగంలోని వ్యక్తికి వందనం అర్పించడమే మా లక్ష్యం" అని అన్నారు.సంప్రదించండి: 78422 78899 / 72071 77000

## బీటీ రోడ్డు నిర్మాణం కలేనా?

**- రెండేళ్లుగా మట్టిరోడ్డుతో వాహనదారుల అవస్తలు.- వర్షాకాలంలో బురద,ఎండాకాలంలో ధూళి.- వంతెన పూర్తైనా రోడ్డు పనులు నిల్.- అత్యవసర సేవలకు తీవ్ర ఆటంకం.- తక్షణమే బీటీ రోడ్డు నిర్మించాలని ప్రజల డిమాండ్.**





లోకల్ గైడ్/తాండూర్: గత రెండు సంవత్సరాల నుంచి మట్టి రోడ్డుపై ప్రయాణం చేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు ఈసారైనా బీటీ రోడ్డు నిర్మిస్తారా?లేక అది కలగానే మిగిలిపోతుందానని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ వంతెనకు ఇరువైపులా ఇప్పటికీ మట్టిరోడ్డు ఉండడంతో స్థానికులు, వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ సమస్య వెంటాడుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.వర్షాకాలంలో రహదారి పూర్తిగా బురదమయంగా మారి వాహనదారులు ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. ద్విచక్రవాహనాలు జారిపడటం, ఆటోలు మరియు ఇతర వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోవడం వంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. అత్యవసర సేవల వాహనాలు సైతం సమయానికి చేరుకోలేకపోతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.వంతెన నిర్మాణం పూర్తయినా, ఇరువైపులా బీటీ (తారు) రోడ్డు వేయకపోవడం వల్ల సకాలంలో గమ్యానికి చేరలేకపోతున్నామన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు ఈ రహదారిపై ఆధారపడుతున్నప్పటికీ, ప్రతిరోజూ ధూళి, బురదతో ఇబ్బందులు పడుతున్నారు.ఇందుకు సంబంధించి పలుమార్లు వివిధ వార్త పత్రికల్లో ప్రచురించిన అధికారులు అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నిధులు కేటాయించి వంతెనకు ఇరువైపులా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు,వాహన దారులు డిమాండ్ చేస్తున్నారు.

# 14,15 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 1 . (లోకల్ గైడ్) సిఐటియు నల్గొండ జిల్లా 13వ మహాసభలు ఈనెల 14,15 తేదీలలో నల్గొండ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు.ఆదివారం సీఐటీయూ నల్గొండ జిల్లా విస్తృతస్థాయి సమావేశం దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల పోరాటాల సారధి సిఐటియు నల్లగొండ జిల్లా 13 వ మహాసభలు పోరాటాల పురిటీగడ్డ నల్లగొండపట్టణంలో 2026 ఫిబ్రవరి 14,15 తేదీలలో జరుగుతున్నాయని తెలిపారు.ఈ మహాసభలలో జిల్లాలోని 33 మండలాల నుండి జిల్లావ్యాపితంగా వివిధ యూనియన్స్ నుండి 500 మంది ప్రతినిధులు, అఖిల భారత రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు.ఐక్యత పోరాటం నినాదంతో 1970 లో సిఐటియు ఏర్పడినప్పటి నుండి దేశంలో కార్మికవర్గ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసింది. సిఐటియు కేవలం కార్మికుల హక్కులే కాకుండా, రైతాంగము, వ్యవసాయ కార్మికులు, సామాజిక సంఘాల పోరాటాలకు సంఘీభావంగా అండగా నిలుస్తుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతికంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్నది. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే విధంగా 2020 సంవత్సరంలో పార్లమెంట్లో బిల్లు 29 కార్మిక చట్టాలను రద్దు పరిచే విధంగా పార్లమెంటులో చట్టం తెచ్చి నాలుగు లేబర్ కోడ్లను అమలుకు ప్రయత్నిస్తున్నది ఈ విధానాలకు వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్మికుల పోరాటాల ఫలితంగా వాటిని నివారించగలుగుతున్నాం. స్వాతంత్రం నాటినుండి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే విమానయానం ఓడరేవులు టెలికం ఇన్సూరెన్స్ బొగ్గు గనులు బ్యాంకింగ్ ఉక్కు పరిశ్రమలు అన్నింటిని కారు చౌకగా (అంబానీ ఆదానీలకు) కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతు దేశ సంపదను సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పరిశ్రమలతో పాటు 73 షెడ్యూల్డ్ పరిశ్రమలలో గత ఏడు సంవత్సరాలుగా కనీస వేతనాలు జీవోలను సవరించటం లేదు. గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అశా, అంగన్వాడీ మధ్యాహ్నభోజన కార్మికులు, విఓఏ, ఉపాధి హామీ, ఫీల్డు అసిస్టెంట్ లతో పాటు అనేక రకాలు పార్ టైమ్, గౌరవ వేతన ఉద్యోగులకు వేతనాలు పెంచటం లేదు. భవన నిర్మాణం, హమాలీ, ట్రాన్స్పోర్టు, కార్మికులు సంక్షేమము గాలికి వదిలేసినది. అన్నిరకాల అసంఘటిత కార్మికుల హక్కులు కాలరాయబడుతున్నది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులకు అనేక వాగ్దానాలు చేసినది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వాగ్దానాల అమలు కు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో కార్మిక వర్గం తీవ్ర అసంతృప్తికి గురి అవుతున్నదని అన్నారు.జిల్లాలో రాబోవు రోజుల్లో కార్మికుల పక్షాన మరిన్ని పోరాటాలు ఆందోళనలు నిర్వహించేందుక ఫిబ్రవరి 14,15 తేదీలలో నల్లగొండ పట్టణంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు వేదికగా కానున్నాయి. ఈ మహాసభలో కార్మికుల ఆర్థిక, సామాజిక సమస్యలపై చర్చలు జరగనున్నాయి. కార్మిక, కర్షక మైత్రి ద్వారానే పాలకుల దుష్ట విధానాలను తిప్పికొట్టగలమని అన్నారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి సలీం జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, అవుత సైదులు సహాయ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, చింతపల్లి బయన్న మల్లు గౌతమ్ రెడ్డి నల్ల వెంకటయ్య ఏర్పుల యాదయ్య పెంజర్ల సైదులు రొండి శ్రీను, భూలక్ష్మి, వెంకటమ్మ,బొందు పార్వతి సునీత లకపాక రాజు, పోలే సత్యనారాయణ, అవుట రవీందర్ అద్దంకి నరసింహ ఆదిమల్ల సుధీర్ జేరిపోతుల ధనంజయ్ వరికుప్పల ముత్యాలు ఎస్.కె బషీర్ పొన్న అంజయ్య సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం.



లోకల్ గైడ్/బంట్వారం:మండల పరిధిలోని సల్బత్తాపూర్ గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని,ఈషా హాస్పిటల్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భరత్ రెడ్డి, ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ బాలప్ప, సహకారంతో ఏర్పాటు చేశారు.శిబిరంలో సుమారు 200 మంది రోగులకు ప్రముఖ వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ వంశీ,పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. రక్తపోటు, మధుమేహం, సాధారణ జ్వరాలు,తదితర వ్యాధులకు, సంబంధించిన పరీక్షలు చేసి, వైద్య సలహాలు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ భరత్ రెడ్డి,మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈషా హాస్పిటల్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ బాలప్ప, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు,మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ.

- మందకృష్ణ మాదిగ పోరాటం వర్ణించలేనిది.

- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్.



లోకల్ గైడ్/తాండూర్: ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిదని, వారి త్యాగఫలంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యపడిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాదిగ పేర్కొన్నారు.ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహనికి పూలదండలు వేసి అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామిదాస్ మాట్లాడుతూ... ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం ప్రతి సంవత్సరము మార్చి 1న తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాటం మరువలేనిది అన్నారు.మాదిగలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక, సామాజిక, విద్య రంగంలలో సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన 30 సంవత్సరాల ఉద్యమం వర్ణించలేనిదని కొనియాడారు. దీంట్లో భాగంగా, మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవంలో పాల్గొన్న.

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ మార్చి ఒకటి ( లోకల్ గైడ్ తెలంగాణ) మాడ్గులపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన భారత రాజ్యాంగ నిర్మాత డా,, బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ మహోత్సవంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సమాజానికి సామాజిక న్యాయం జరగాలి అని వారు రచించిన రాజ్యాంగం సాక్షిగా తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తూ వారి స్ఫూర్తి తో పరిపాలన కొనసాగిస్తుంది అని అన్నారు.ఒక శాసనసభ్యుడిగా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అంబేద్కర్ ఆశయ సాధనలో పనిచేస్తానని అని అన్నారు..



ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...

## యువత వ్యాపారరంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్డులో సాయి ఫ్యాషన్ హాబ్

ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్డులో ఎలికట్ట మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన సాయి ఫ్యాషన్ స్టోర్ ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. షాద్ నగర్ అభివృద్ధికి ఇలాంటి కొత్త వ్యాపార సంస్థలు దోహదపడతాయని తెలిపారు. అలాగే, సాయిప్రసాద్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేసి, సాయి ఫ్యాషన్ స్టోర్ మంచి లాభాలు సాధిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, వేణుగోపాల్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ లైబ్రరీ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, శివ ఎస్పీ, మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు చెర్క శివ, వినోద్, రామస్వామి, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అందరూ సోదరభావంతో మెలగాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హాఫీజ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



( లోకల్ గైడ్ షాద్ నగర్)జిల్లేడు చౌదరిగూడ మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హాఫీజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం



సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సర్వమత సమానత్వానికి కట్టుబడి ఉంటుందని, నియోజకవర్గంలో సామరస్య వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని, మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

కీ"శే"మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఈ మండుతున్న ఎండల్లో ప్రజలకు చల్లని త్రాగు నీటిని అందించాలనే ఉదేశ్యంతో మహాదేవ్ పూర్ సర్పంచ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి వారి తండ్రి గారైనా కీ"శే"మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం రామచంద్ర పూర్ చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు."శే"మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతు దానాలలో అన్నిటికంటే గొప్పది జలదానమని నీరు జీవానికి ఆధారమని అన్నారు, రహదారులపై నడిచే ప్రయాణికులు,వృద్ధులు,తదితలు దాహం వేసినప్పుడు ఈ చలివేంద్రం వారి అలసటను తీర్చే ఒక ఆశాకిరణంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తనయుడు రామకృష్ణ, ఉమెంతలా సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ తనయుడు గోపాల్,కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్,రేగడిచిలుకమర్రి సర్పంచ్ శ్వేతా శివకుమార్ రెడ్డి,ఉత్తరాస్ పల్లి సర్పంచ్ నందు



ఉపసర్పంచ్ అలీం,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,ఉపసర్పంచ్ లు, నాయకులు బంధులాల్,బాబురావు,నరసింహారెడ్డి,నర్సింలు,బుచ్చయ్య,రాజా రామేశ్వర్ రెడ్డి,వెంకటేష్,దర్గా రామచంద్రయ్య,గోపాల్ నాయక్, రామచంద్రయ్య,కుమార్, నరసింహారెడ్డి,సురేష్,బాల్రాజ్,చంద్రశేఖర్,నర్సిములు,నర్సింలు గౌడ్,ఆయా గ్రామాల కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్, బైరంపల్లి యాదయ్య,రవీందర్ గౌడ్, రాములు,నర్సింహ రెడ్డి, వార్డు మెంబర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్‌పేట్ డివిజన్‌లో స్థానిక సమస్యలపై బీజేపీ నాయకుల పర్యటన

డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హాఫీజ్‌పేట్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. హాఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హుడా కాలనీ, గంగారాం ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం స్థానికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, ఫిర్యాదులను నమోదు చేసుకున్నారు. ముఖ్యంగా గంగారాం బస్తీ దవాఖానలో వసతుల కొరతపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దవాఖానలో మెరుగైన వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, అవసరమైన సిబ్బంది నియామకం వంటి అంశాలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ..ప్రజల మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత స్థానిక పాలకవర్గాలదేనని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి, సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్, మోహన్ ముదిరాజ్, డివిజన్ కార్యదర్శి రాజు యాదవ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, నాయకులు పవన్ కుమార్, రామకృష్ణ, మునిస్వామి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిఆర్ఎస్ సర్కార్ ఇళ్లను కట్టిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చుతుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్.

రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బుల్డోజర్ రాజ్యం నడుస్తోంది.పేదల ఇళ్లను కూలగొట్టడండ భూములను అమ్మడండ రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా చేయడమే సీఎం రేవంత్ రెడ్డి పాలన.మూసీనదీ అభివృద్ధి పేరిట ముఖ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్ల రూపాయల చేస్తున్న స్కామ్ చేసేందుకే. మూసీనదీ పొడవున లక్షా యాభై వేల పేదల ఇళ్లను కూలగొట్టేందుకు సిద్ధం -బాధితులకు మా పార్టీ పూర్తి అండగా ఉంటుందని కే టీ ఆర్ బరోసా.రెండేళ్లు మీ ఇళ్లను, భూములను కాపాడుకోండిడ మా ప్రభుత్వం వచ్చాక మీ ఇళ్లను ముట్టకుండా చూసే బాధ్యత మాది.మూసీ బాధిత కుటుంబాలతో 3 కిలోమీటర్లు 'మూసీ దండు మార్చ్' పాదయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డీ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్తిక్ రెడ్డిలు.








రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హాయాంలో లక్షలాది మంది పేదలకు ఇళ్లను కట్టిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చిన రెండేళ్ల కాలంలో పేదల ఇళ్లను కొలుస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఒకవైపు దేశంలో బీజేపీ బుల్డోజర్ రాజ్యం నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీతో పాటు మిగిలిన నేతలంతా చెబుతుంటే, తెలంగాణలో జరుగుతున్న ఈ బుల్డోజర్ రాజ్యం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. రేవంత్ పంపిస్తున్న సంచుల కట్టల కోసం చూడనట్లు వదిలేస్తున్నారన్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ప్రజల ఇళ్లను కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే తన పనిగా పెట్టుకున్నారన్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఒక్క ప్రాజెక్టు గాని కట్టారా కేవలం విధ్వంసమే తన విధానంగా పెట్టుకుని ముందుకు పోతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈరోజు హైదరాబాద్‌లో మూసీ ప్రాజెక్టులో భాగంగా పెద్ద ఎత్తున తమ ఇళ్లను, భూములను, అపార్ట్‌మెంట్లను కోల్పోతున్న రాజేంద్రనగర్ ప్రాంతంలోని హైదర్ షా కోట్ మరియు మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ బాధితులను కలిసి వారికి సంఘీభావం తెలిపారు. మూసీ బాధితుల కోసం వారు నిర్వహించిన 'మూసీ దండు మార్చ్' పాదయాత్రలో మూడున్నర కిలోమీటర్ల పాటు అనేకమంది బాధితులను కలుస్తూ కేటీఆర్ ముందుకు సాగారు. మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ దగ్గర జరిగిన సమావేశంలో కేటీఆర్ బాధితులతో మాట్లాడారు. మరో రెండేళ్లు తమ భూములను, అపార్ట్‌మెంట్లను కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలని, ఈ పోరాటంలో భారత రాష్ట్ర సమితి మీకు అండగా ఉంటుందని, తిరిగి కేసీఆర్ గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ కోసం ఎవరి భూములు, ఇళ్లు పోకుండా చూస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.అపార్ట్‌మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ఎన్ని రకాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా, వేడుకున్నా, చివరికి పసిపాపల పట్ల కనికరం చూపాలని కోరినా, కర్కశంగా ఇళ్లను ఖాళీ చేయిస్తూ, బెదిరింపులకు దిగుతూ విధ్వంసానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కొడంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇళు ,, దుర్గం చెరువు వద్ద తన సోదరుడి తిరుపతిరెడ్డి ఇల్లు కూడా చెరువు ఎఫ్ టి ఎల్ భాగంలో ఉన్నాయి. ముందు ఆ ఇళ్లను కూల్చి పేదల ఇళ్ల వద్దకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అద్భుతమైన ప్రగతి భవన్ సిద్ధంగా ఉన్నా దాన్ని కాదని చెప్పి 200 కోట్ల రూపాయలతో తనకంటూ ఒక నివాసం నిర్మించుకుంటున్నారన్నారు.రేవంత్ రెడ్డి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఇళ్లను కూలగొట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో వందల మంది ఇళ్లు కూలగొట్టిన రేవంత్ రెడ్డి, అటు రామగుండం, మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఇబ్బంది కలిగేలా, వారి జీవితాలను చిన్నాభిన్నం చేసేలా ఇళ్లు కూలగొడుతున్నారని విమర్శించారు.మూసి అభివృద్ధి పేరుతో సీఎం బారీ స్కాంకు తెర లేపాడు.. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం తన అనుచరులకు, అన్నదమ్ములకు, కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇవ్వడం కోసం మూసీ పేరుతో భారీ స్కామ్‌కు తెరలేపారని, ఇందుకోసం పేదల ఇళ్లను పణంగా పెడుతున్నారన్నారని కేటీఆర్ విమర్శించారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం 16 వేల కోట్ల రూపాయలతోనే మూసీ సుందరీకరణతో పాటు రోడ్లు పై ఓవర్ల కు ఒక్క ఇళ్లు కూడా పోకుండా డీపీఆర్ సిద్ధం చేశామని కేటీఆర్ తెలిపారు.ఈరోజు మూసీ బఫర్ జోన్‌కు సంబంధించి రకరకాల మాటలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆరోజు అధికారంలో ఉన్నప్పుడు ఇదే అపార్ట్‌మెంట్లకు పర్మిషన్ ఇచ్చిందని, మరి అలాంటి అధికారులపై, ఆనాడు అనుమతులు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొట్టాలా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో బీజేపీ బుల్డోజర్ రాజ్యం నడిపిస్తోందని విమర్శలు చేస్తారని, మరి తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల ఇళ్లపై బుల్డోజర్ పెట్టడం తెలియదా అని ప్రశ్నించారు మరోవైపు మూసీలో ఇళ్లు ఉన్నాయని అబద్ధాలు చెబుతూ ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, తమ సొంత మంత్రులు, ప్రజా ప్రతినిధులకు ఉన్న ఫార్మ్‌హౌస్‌లు, విల్లాలు, ఇళ్లను ఎందుకు ముట్టుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు . రాష్ట్రాన్ని ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ నడుపుతున్నాడని, అందుకే ఇన్ని రకాల ఇబ్బందులు వస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి లాంటి భూ బకాసురుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని కేటీఆర్ పిలుపునిచ్చారు.మూసీ బాధితుల కోసం భారత రాష్ట్ర సమితి అన్ని రకాలుగా అండగా ఉంటుందని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు తెలిపారు. వీరికి సంబంధించిన న్యాయపోరాటంలోనూ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మూసీ ప్రాజెక్టు కోసం వేలమంది ఇళ్లను కూల్చడం ఆపేయాలని, తమ ఎమ్మెల్యేలను, నాయకులను పంపి బెదిరింపులకు దిగడం మానుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులకు, ఇళ్లకు బదులు డబ్బులు ఇస్తామని మోసం చేసే ప్రయత్నాలకు లొంగకుండా బాధితులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి కార్తిక్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రివార్డు పాయింట్ల పేరుతో సైబర్ మోసాలు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విమల హెచ్చరిక.




లోకల్ గైడ్/బంట్వారం:బ్యాంక్ రివార్డు పాయింట్ల పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని బంట్వారం ఎస్సై విమల, మండల ప్రజలను హెచ్చరించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల మీ బ్యాంక్ రివార్డు పాయింట్లు గడువు ముగియబోతున్నాయి పాయింట్లను నగదుగా మార్చుకోండి వంటి సందేశాలు వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా పంపిస్తూ సైబర్ నేరగాళ్లు మోసాలకు తెరలేపుతున్నారని తెలిపారు. ఆ సందేశాల్లో ఉన్న లింకులను క్లిక్ చేయించి, ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేయించుకుని మొబైల్ ఫోన్‌లలోకి చొరబడి బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులు కాజేస్తున్నారని వివరించారు.ప్రజలు ఇటువంటి ఫేక్ మెసేజ్‌లను నమ్మవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు పంచుకోవద్దని ఎస్సై విమల సూచించారు.ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చిన పక్షంలో సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.ప్రజల అప్రమత్తతతోనే సైబర్ మోసాలను అరికట్టగలమని ఎస్సై విమల, స్పష్టం చేశారు....

## స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడుగా సిరిసిల్ల శ్రీనివాస్ ఎన్నిక



మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 1, లోకల్ గైడ్ స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడుగా సిరిసిల్ల శ్రీనివాస్ ఎన్నికైనారు. ఆదివారం 4డివిజన్ ఆర్ జి కె కాలనీలో స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంజరిగింది. ఈ సందర్భంగా పలువురికి లేబర్ కార్డులు పంపిణీ చేశారు. అదే విధంగా అన్నదానం కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా లేబర్ యూనియన్ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి,తనను స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా పని చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి కె కాలనీ వాసులు టి.రవి, వెంకట్, ఎస్. సాయిగౌడ్ ముబారక్,నర్సమ్మ, సుజాత, భాగ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో

ఉద్యమకారులకు టికెట్ ఇవ్వాలి: బద్దం పరుశురాంరెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి, ప్రతినిధి, మార్చి 1, లోకల్ గైడ్:రాబోయే జీహెచ్ ఎంసీ ఎన్నికలలో ఉద్యమ కారులకు మాత్రమే వినాయక్ నగర్, కాకతీయ నగర్ డివిజన్ లలో బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వాలని ఆ పార్టీ మల్కాజిగిరి నియోజక వర్గం ఇంచార్జ్ బద్ధం పరుశురాం రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ మాజీఅధ్యక్షులు రంపె చంద్రమౌళి ఆధ్వర్యంలో 137వ కాకతీయనగర్ డివిజన్ లో శ్రీసాయినగర్ కాలనీలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జ్ బద్ధం పరుశురాం రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి సర్కిల్ మాజీ అధ్యక్షులు రంపె చంద్రమౌళి మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధికై ఉద్యమకారులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారాలతో పెండింగ్ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమష్టిగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలను కలిసి ఉద్యమ కారులకు మాత్రమే టికెట్ ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోపాల్, రామ్ లాల్,వెంకటేష్ చారి, రమేష్, ఇస్తారి,పాషా వెంకటేష్, కృష్ణ, రాజుచారి, అరుణ్, జగదీశ్ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొగతాగుడు ప్రమాదం, బూడిద చెబుతున్న జీవన సత్యం

-సిగరెట్ బూడిద చెబుతున్న గట్టి హెచ్చరిక..జీవితం విలువైనది!



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నేలపై పడిన సిగరెట్ బూడిద మనిషిని ఇలా హెచ్చరిస్తుంది.. ఈ రోజు నేను నీవల్ల ఈ స్థితిలో ఉన్నాను. రేపు నావల్ల నువ్వు ఇదే స్థితిలో ఉంటావు, ఈ భావోద్వేగ వాక్యం ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతూ, పొగతాగుడి ప్రమాదాలపై ఆలోచింపజేస్తోంది. సిగరెట్ బూడిదను ప్రతీకగా తీసుకుని చెప్పిన ఈ సందేశం, ధూమపానం మన ఆరోగ్యాన్ని ఎలా నాశనం చేస్తుందో స్పష్టంగా తెలియజేస్తోంది. ఒక చిన్న అలవాటు అనిపించే సిగరెట్, క్రమంగా మన శరీరాన్ని బలహీనపరుస్తూ ప్రాణాంతక వ్యాధులకు దారి తీస్తుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వంటి అనేక అనారోగ్య సమస్యలకు ధూమపానం ప్రధాన కారణమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రతి ఏడాది లక్షలాది మంది ధూమపానం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. అయినప్పటికీ, కొంతమంది యువత అలవాటుగా లేదా ఒత్తిడిని తగ్గించుకోవాలనే భావంతో పొగతాగడం ప్రారంభిస్తున్నారు. కానీ ఆ తాత్కాలిక సంతృప్తి, భవిష్యత్తులో తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. నిపుణులు చెబుతున్నట్లుగా, ధూమపానం మానడం ద్వారా ఆరోగ్యాన్ని తిరిగి సాధించుకోవచ్చు. కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా అలవాటును మానేందుకు ప్రోత్సహించాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని గుర్తుంచుకుని, ప్రతి ఒక్కరూ పొగతాగుడిని పూర్తిగా విరమించుకోవాలి. ఈ బూడిద సందేశం కేవలం మాట కాదుడ జీవితం పై గట్టి హెచ్చరిక.

## ఘనంగా ఈ కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు.





రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి.కార్తిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఎంతో ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ సర్కిల్ ల్లోని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, మహిళా నాయకురాలు లక్ష్మీరాజ్, ఎన్. రాము యాదవ్ ల ఆధ్వర్యంలో కార్తీక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాలు కేకులను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం నగరంలోని శ్రీనగర్ కాలనీలో కార్తీక్ రెడ్డి నివాసంలో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు శాలువాలు పూలమాలతో కార్తీక్ రెడ్డి ని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, అక్కేమ్ రాఘవేందర్ యాదవ్, ఎడ్లకాడి సూర్యం, డాక్టర్ రవీందర్, శీలం తిరుపతిరెడ్డి,గగన్ పహడ్, యాదయ్య, పి జీవన్దాస్, ఉమా రెడ్డి, జాలిగం చిత్తారి, బండ రాజేష్ యాదవ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో పలు విమానాల రద్దు..

### గల్ఫ్ ప్రయాణికుల అవస్థలు

శంషాబాద్ మార్చి 1!(లోకల్ గైడ్);ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా విమానయాన సంస్థలు తమ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా విమాన మార్గాలను మార్చడం లేదా రద్దు చేస్తున్నాయి. ఆదివారం తాజా పరిణామాల ప్రకారం...శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానంగా గల్ఫ్, అరబ్ దేశాలకు వెళ్లే సర్వీసులపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. శంషాబాద్ నుంచి వివిధ దేశాలకు వెళ్లాల్సిన 23 విమాన సర్వీసులు రద్దయ్యాయి. అదేవిధంగా వివిధ దేశాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 21 విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. దుబాయ్, దోహా (ఖతార్), కువైట్, దమ్మామ్, సౌదీ అరేబియా, షార్జా, అబుదాబి, జెద్దా, మస్కట్ దేశాలకు వెళ్లాల్సిన 23 విమాన సర్వీసులు రద్దయ్యాయి.

### ప్రయాణికుల ఆందోళన..

ముందస్తు సమాచారం లేకుండా విమానాలు రద్దు కావడంతో ఎయిర్ పోర్టులో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇతర దేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తమ కనెక్టింగ్ ఫ్లైట్స్ మిస్ అవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. సుదూరం ✓ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు ఎయిర్ పోర్టులోనే పడిగాపులు కాస్తున్నారు. కొన్ని సంస్థలు టికెట్ రీఫండ్ లేదా ప్రత్యామ్నాయ తేదీలను కేటాయిస్తున్నప్పటికీ, యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో సర్వీసులు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.

### యుద్ధం కారణంగా విమాన మార్గాల్లో మార్పులు

ఇరాన్, ఇజ్రాయెల్ వైమానిక క్షేత్రాలను మూసివేయడం లేదా ప్రమాదకరంగా ప్రకటించడం వల్ల విమానాలు సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది . దీనివల్ల విమాన పయాణ కాలం 2 నుంచి 3 గంటలు పెరుగుతోంది. సుదీర్ఘ మార్గాల వల్ల ఇంధన ఖర్చు పెరిగి, విమాన టికెట్ల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతానికి ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉంది. గల్ఫ్ దేశాలకు ట తమ విమాన సంస్థల నుంచి అధికారిక సమాచారం అందిన తర్వాతే ఎయిర్ పోర్టుకు బయలుదేరడం శ్రేయస్కరమని పలువురు చెబుతున్నారు.

# ఆర్యవైశ్యులు ఆత్మ విమర్శ చేసుకోవాలి..

రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వని వారిని తిరస్కరించాలి

మిర్యాలగూడ మున్సిపల్ సీట్ జనరల్ మహిళకు వచ్చినా దక్కని అవకాశం

బీసీలకు కేటాయించిన వైనం.

ఆర్యవైశ్యులు ఐక్యం కావలసిన ఆవశ్యకత

సన్మాన సభలో పలువురు ఆర్యవైశ్యుల ఆరోపణలు.







మిర్యాలగూడ మార్చి ఒకటి (లోకల్ గైడ్,తెలంగాణ)ఆర్యవైశ్యులు ఆత్మ విమర్శ చేసుకోవాలని రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వని వారిని తిరస్కరించాలని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వాసవి భవన్ లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఆర్యవైశ్య అభ్యర్థులకు సన్మాన సభలో అఖిలభారత ఆర్యవైశ్య మహిళా నాయకురాలు రాయపూడి భవాని, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెడ్ల జవహర్ బాబు, పందిరి రవీందర్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్య వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీల నుండి సరైన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవి ఆర్యవైశ్య ప్రముఖులకే కేటాయిస్తామని పలువురు రాజకీయ ప్రముఖులు అధికార ప్రతినిధులు ప్రకటించినప్పటికీ జనరల్ మహిళకు రిజర్వేషన్ కేటాయించిన మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవిని ఉద్దేశపూర్వకంగా బీసీ మహిళలకు కేటాయించడం అన్యాయమన్నారు. పదవులు శాశ్వతం కాదని కనీస గౌరవం కూడా ఇవ్వని వారిని గుర్తుంచుకోవాలని, ఆర్యవైశ్యులు ఏ పార్టీ ద్వారా పనిచేస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఆయా ప్రాంతాలలో ఆర్యవైశ్యులు ఎన్నికల బరిలో ఉంటే వారికి ఓటు వేసి తమ నైతిక విలువలను చూపాలని పిలుపునిచ్చారు.మన ఓటు మన వాళ్ళకే వేయాలనే సంకల్పం రావాలని,ఓటు వేసే ముందు వాసవీ మాతాను స్మరించుకోవాలన్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా స్పందించే వరకే మద్దతు తెలపాలని అన్నారు. ఆర్యవైశ్యులు అంటే వ్యాపారం వ్యాపారం చేసుకుంటారని వారికి రాజకీయ ప్రాధాన్యత ఎందుకని చిన్నచూపు ఉందని దీనిని ప్రతిఘటించాల్సిన నైతిక బాధ్యత ప్రతి ఒక్క ఆర్యవైశ్యులపై ఉందని అన్నారు. పదవులు పొందిన ఆర్యవైశ్యులు తమ పనులకే వచ్చిన ఆర్యవైశ్యులను ఆదరించాలని వారి పనుల విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఆర్యవైశ్యులు సామాజిక రాజకీయ అంశాలలో తమ ధోరణి మార్చుకొని తాము దేనికైనా సిద్ధం అనే విధంగా తయారు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు సాధించిన ఆర్యవైశ్య అభ్యర్థులు పందిరి గీత గుడిపాటి క్రాంతి నవీన్, మిట్టపల్లి శ్రీదేవి కృష్ణయ్య లను ఆర్యవైశ్య సంఘం, అసోసియేషన్, వివిధ వాసవి క్లబ్ ప్రతినిధులతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, పట్టణ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, బందర్ కుశలయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి, గుడగుంట్ల శరణ్య గణేష్, లకుమారపు సుష్మ శ్రీధర్, చిల్లంచర్ల శ్రీనివాస్ జయిని రాములు, లకుమారపు పాండురంగయ్య, వరుణ్ లతోబాటు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వివిధ వాసవి క్లబ్ చైర్మన్లు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# హైదరాబాద్‌లో విశాల్ మరియు శేఖర్ లైవ్ కన్సర్ట్ సిగ్నేచర్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ 'రూట్ ఫర్ మాంగ్రోవ్స్'

ద్వారా బిసంగీతాన్ని, పర్యావరణ పరిరక్షణను హైదరాబాద్‌లో ఒకటి చేస్తోంది.

జైపుర్, గుర్‌గావ్, హైదరాబాద్‌లలో సంగీతం, సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను 'రూట్ ఫర్ మాంగ్రోవ్స్' ఒకచోటకు చేరుస్తోంది.



కుత్బుల్లాపూర్ మార్చి 01 (లోకల్ గైడ్ ప్రతినిధి)సిగ్నేచర్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తన వినూత్న కన్సర్ట్ సిరీస్ 'రూట్ ఫర్ మాంగ్రోవ్స్'ను హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో విశాల్ మరియు శేఖర్‌ల అద్భుతమైన ప్రదర్శనతో కొనసాగించింది. భారతదేశంలోని మాంగ్రోవ్ (మడ అడవుల) పునరుద్ధరణకు సపోర్ట్‌గా, ప్రత్యక్ష సంగీతాన్ని పర్యావరణ పరిరక్షణ చర్యలతో అనుసంధానించే ఈ మూడు నగరాల సాంస్కృతిక యాత్ర ఈ కన్సర్ట్‌తో ముగిసింది.మడ అడవుల ప్రాముఖ్యతను చాటిచెప్పేలా ఒక సాంస్కృతిక చొరవగా రూపొందిన 'రూట్ ఫర్ మాంగ్రోవ్స్', ప్రత్యక్ష వినోదాన్ని పర్యావరణ అవగాహన, భాగస్వామ్యానికి ఒక వేదికగా




మారుస్తుంది. ట్రైబ్‌వైబ్ ఎంటర్టైన్మెంట్ ద్వారా నిర్వహించిన ఈ హైదరాబాద్ కన్సర్ట్, ఉత్తేజకరమైన ప్రదర్శనలతో పాటు వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, బాధ్యతాయుతమైన జీవనశైలిపై బలమైన సందేశాన్ని ఇస్తూ ఈ సిరీస్‌ను ముగించింది.విశాల్ మరియు శేఖర్ తమదైన శైలిలో అద్భుతమైన ఉత్సాహంతో వేదికపై ప్రదర్శన ఇచ్చారు. 'దేశీ గర్ల్', 'దస్ బహానే', 'బచ్నా ఏ హసీనో', 'తూ మేరీ', 'దీవాంగీ దీవాంగీ' వంటి తమ సూపర్ హిట్ పాటలతో ప్రేక్షకులను కట్టిపడేశారు. వీరి ప్రదర్శన కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాలేదు. సంగీతానికి వేదిక దాటి సమాజంలో మార్పును ప్రేరేపించే శక్తి ఉందని అభిమానులకు గుర్తు చేస్తూ ఒక సామాజిక పిలుపునిచ్చింది.డయాజియో ఇండియా( డియాగో ఇండియా ) మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్, పోర్ట్‌ఫోలియో హెడ్ ఆనందిత దత్తా, అలాగే ట్రైబ్‌వైబ్ ఎంటర్టైన్మెంట్ ఫౌండర్, సీఈఓ శోభన్ షా ఈ కార్యక్రమం గురించి మాట్లాడారు. ఈ వినూత్న ప్రయత్నంతోపాటు కన్సర్ట్ విజయవంతం కావడం పట్ల వారు తమ ఉత్సాహాన్ని పంచుకున్నారు.విశాల్ మరియు శేఖర్ మాట్లాడుతూ.. "సంగీతం అనేది అనుబంధాలకు సంబంధించింది. అది భావోద్వేగాలతో అయినా, ప్రజలతో అయినా లేదా మన చుట్టూ ఉన్న ప్రపంచంతో అయినా సరే. 'రూట్ ఫర్ మాంగ్రోవ్స్' మాకు ఒక గొప్ప ఆశయంతో ముడిపడే అవకాశాన్ని ఇచ్చింది. మడ అడవులు మన తీర ప్రాంతాలను, నగరాలను, లక్షలాది ప్రాణాలను కాపాడుతాయి. కానీ మనలో చాలామంది వాటి గురించి ఆలోచించరు. మా సంగీతం ఈ రోజు ఒక్కరినైనా మార్పు దిశగా అడుగులు వేయడానికి ప్రేరేపిస్తే, మేం మా బాధ్యతను నెరవేర్చినట్లే. ఆందోళనను ఆచరణగా మార్చే ఇటువంటి ఉద్యమంలో భాగం కావడం మాకు గర్వంగా ఉంది" అని చెప్పారు.మడ అడవులు భారత్‌కి అత్యంత శక్తివంతమైన సహజ రక్షణ కవచాలు. ఇవి తీర ప్రాంత ప్రజలను కాపాడటంతో పాటు, కార్బన్‌ను పీల్చుకుని వాతావరణాన్ని శుద్ధి చేస్తాయి. జీవవైవిధ్యాన్ని కాపాడతాయి. 'రూట్ ఫర్ మాంగ్రోవ్స్' కార్యక్రమం ద్వారా, సిగ్నేచర్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఈ మడ అడవుల పునరుద్ధరణపై అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణ పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటోంది.

## ప్రవాస కేరళీయుల భద్రతపై సీఎం విజయన్ ప్రధానికి లేఖ




తిరువనంతపురం : గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేరళ సిఎం పినరయి విజయన్ ప్రధాని మోడీకి లేఖ రాశారు. పరిస్థితి అవసరమైతే లక్షలాది మంది భారతీయుల భద్రత, సంక్షేమంతో పాటు వారి సురక్షిత తరలింపు కోసం చేయాల్సిన ప్రత్యేక కార్యక్రమాల అవసరాన్ని లేఖలో ఉద్ఘాటించారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వారిలో అగ్రభాగం కేరళా వాసులే ఉన్న సంగతి తెలిసిందే. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడి తర్వాత, గల్ఫ ప్రాంతంలో యుద్ధ నీడలు అలముకుంటున్నాయని, ఈ ప్రాంతంలో పనిచేస్తున్న వారి కుటుంబసభ్యులు, బంధువులు, ఆత్మీయుల భద్రతపై తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. భద్రతా పరిస్థితి మరింత దిగజారితే, యుద్ధ ప్రాంతాల నుండి భారతీయులను తరలించడానికి కార్యాచరణ ప్రణాళిక అవసరమని పునరుద్ఘాటించారు. విదేశాల్లో పనిచేస్తున్న పౌరులు, వారి బంధువుల గురించి సమాచారం కోసం కేరళ ప్రభుత్వం హెల్ప్‌లైన్‌లను ప్రారంభించిందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) ప్రకారం.. ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటినుండి ప్రవాస కేరళీయుల వ్యవహారాల విభాగం (ఎన్‌ఒఆర్‌కెఎ) ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌లు 381 కాల్స్‌ను ప్రాసెస్ చేశాయి. ఇప్పటి వరకు, 137మంది ప్రవాసభారతీయులు, గల్ఫ్‌లో పనిచేస్తున్న 244మంది వ్యక్తులు 24 గంటల ఎన్‌ఒఆర్‌కెఎ హెల్ప్‌డెస్క్ సేవలను వినియోగించుకున్నారు. వీటిలో అత్యధికమైన ఫోన్‌కాల్స్ విమానాల రద్దు, భద్రతా సూచలనకు సంబంధించినవని సిఎంఒ కార్యాలయం తెలిపింది. భారత ప్రభుత్వం (జిఒఐ) గల్ఫ్ ప్రాంతం నుండి తరలించేందుకు అవసరమైన విమానాలను ఏర్పాటు చేయనుందా అని అడిగినట్లు సిఎంఒ కార్యాలయం తెలిపింది. గల్ఫ్‌లో పరిస్థితి మరింత దిగజారితే అక్కడి పరిస్థితిపై ప్రవాస కేరళీయులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఖమేనీ మృతి : ఇరాన్ ధ్రువీకరణ



ఇరాన్ : అమెరికా- ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ చర్యను ఇరాన్ తీవ్రంగా పరిగణించింది. కచ్చితంగా బదులు తీర్చుకుంటామని హెచ్చరించింది. ఖమేనీ మృతికి సరైన సమాధానం చెప్పకుండా వదిలిపెట్టేది లేదని ఇరాన్ క్యాబినెట్ పేర్కొంది. ఖమేనీ మృతిపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సంతాపం తెలిపింది. తమ సుప్రీం నేతను చంపిన వారికి కఠిన శిక్ష విధిస్తామని, చరిత్రలో ఎన్నడూ చూడని భయంకరమైన దాడులు ఏ క్షణాల్లోనైనా జరగొచ్చని హెచ్చరించింది. ఇజ్రాయెల్, యూఎస్ స్థావరాల లక్ష్యంగా భారీ ఆపరేషన్ చేపట్టేందుకు ఐఆర్‌జీసీ సిద్ధమైనట్లు అక్కడి మీడియా వెల్లడించింది. ఇక, అమెరికా- ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ కీలక సలహాదారులు అలీ షంఖానీతో పాటు ఐఆర్‌జీసీ చీఫ్ మహమ్మద్ పాక్‌పౌర్ ప్రాణాలు కోల్పోయారని తాజాగా ఇరాన్ ధ్రువీకరించింది. ఈ క్రమంలో ఐఆర్‌జీసీ తన కొత్త కమాండర్-ఇన్-చీఫ్‌ను నియమించింది. మాజీ రక్షణ మంత్రి అహ్మద్ వాహిదీకి ఆ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించారని ఇరాన్ స్టేట్ టీవీ అధికారికంగా ప్రకటించింది. శనివారం తెల్లవారుజామున అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడుల్లో టెహ్రాన్‌లోని ఖమేనీ కార్యాలయం ధ్వంసమైంది. ఈ దాడుల్లో ఖమేనీ కుమార్తె, అల్లుడు మరణించినట్లు అధికార మీడియా తెలిపింది. ఖమేనీ కోడళ్ళలో కూడా ఒకరు చనిపోయారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ అనుబంధంగా ఉండే ఫార్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఇరాన్ 40 రోజులపాటు సంతాప దినాలు పాటిస్తుందని ఓ టీవీ ప్రజెంటర్ కన్నీటిపర్యంతమవుతూ చెప్పారు. శనివారం సాయంత్రానికి, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు టెలివిజన్ ప్రసంగంలో సుప్రీం లీడర్ ఇక 'లేరు' అన్నారు -- అయితే ఖమేనీ 'మరణించారు' అని ఆయన నేరుగా చెప్పలేదు.

## నాగ్‌పుర్‌లో భారీ పేలుడు - 15 మంది మృతి



నాగ్‌పూర్ (మహారాష్ట్ర) : మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లాలో ఆదివారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. కటోల్ ప్రాంతంలోని ఒక పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాద సమయంలో విధుల్లో ఉన్న సుమారు 15 మంది కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ భవనం కొంతమేర కుప్పకూలడంతో మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో కర్మాగారంలో రసాయనాల మిక్సింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌లోని స్థానిక ఆసుపత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మృతదేహాలు గుర్తుపట్ట లేనంతగా కాలిపోవడంతో మృతుల గుర్తింపు ప్రక్రియ క్లిష్టంగా మారింది. ఈ ఘోర ప్రమాదంపై మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం ప్రకటించడంతోపాటు, ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. భద్రతా ప్రమాణాల ఉల్లంఘన వల్లే ఈ ప్రమాదం జరిగిందా లేదా ఇతర సాంకేతిక లోపాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కర్మాగార యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఖమేనీ హత్యకు ప్రతీకారం మా హక్కు




టెహ్రాన్ : "అయాతుల్లా అలి ఖమేనీ హత్యకు ప్రతీకారం తీర్చుకోవడం చట్టబద్ధమైన విధి మరియు హక్కు" అని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ ఆదివారం వెల్లడించారు. అమెరికా మరియు ఇజ్రాయిల్ దాడుల్లో సుప్రీం నేత ఖమేనీ హత్య 'ముస్లింలపై బహిరంగ యుద్ధ ప్రకటన' అని అన్నారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అత్యున్నత రాజకీయ అధికారి మరియు ప్రపంచ వ్యాప్తంగా షియా మతానికి చెందిన ప్రముఖ నేత హత్య.. ముస్లింలపై, ముఖ్యంగా షియా మతానికి వ్యతిరేకంగా, ప్రపంచంలోని ప్రతిచోటా బహిరంగ యుద్ధ ప్రకటనగా భావించబడుతోంది" అని ఇరాన్ అధికారిక మీడియాలో ప్రకటించారు. ఖమేనీ హత్యకు ప్రతీకారం తీర్చుకోవడానికి తమ చట్టబద్ధమైన విధి మరియు హక్కుగా ఇరాన్ భావిస్తోంది అని ఆ ప్ర కటనలో పేర్కొన్నారు.

# యువతలో మానసిక అనారోగ్యం

### అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌తో దెబ్బ మేధోపరమైన పనితీరు సైతం తగ్గుతోంది అంతర్జాతీయ అధ్యయనంలో వెల్లడి




కూల్ డ్రింక్స్, ప్యాక్డ్ స్నాక్స్, ఇన్‌స్టంట్ నూడుల్స్, రెడీ టు ఈట్.. ఇలా చెప్పుకూంటూ పోతే ఈ అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ జాబితా పెద్దగానే ఉంటుంది. యువతలో ఉత్పాదకత, భావోద్వేగ స్థిరత్వం తగ్గడానికి వీటి వినియోగం ప్రధాన కారణమని ఒక అధ్యయనంలో తేలింది. పని చేసే జనాభా ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాలకు ఇది ఆందోళన కలిగించే విషయం. గ్లోబల్ మైండ్ ప్రాజెక్ట్ కింద వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే సేపియన్ ల్యాబ్స్ విడుదల చేసిన గ్లోబల్ మైండ్ హెల్త్ 2025 నివేదిక ప్రకారం.. అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ ప్రభావం కేవలం ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులకే పరిమితం కాలేదు. మానసిక, మేధోపరమైన పనితీరు తగ్గడానికి కూడా కారణమవుతున్నాయని కొత్త ఆధారాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా 18--34 ఏళ్ల వయస్సు వారిలో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.

### యువతపైనే ప్రభావం..

ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ వినియోగిస్తున్న 18--34 ఏళ్ల మధ్య వయస్సు గల యువతలో 41% మంది వైద్యపరంగా నిర్ధారించదగిన తీవ్రమైన మానసిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారు. 55 ఏళ్లు పైబడిన వారితో పోలిస్తే రోజువారీ జీవితంలో ఉత్పాదకతతో పనిచేయడంలో తీవ్ర ఆటంకాలు ఎదురయ్యాయని నివేదించిన యువత దాదాపు నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. 2024--25 మధ్య 85 దేశాల్లో నిర్వహించిన ఈ అధ్యయనం ప్రజల అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగ తీరుతెన్నులను పరిశీలించింది. 18--34 ఏళ్ల వయస్సు గలవారు 2,21,190 మంది, 55 ఏళ్లు పైబడిన వారు 3,00,522 మంది ఇందులో పాల్గొన్నారు.

### ప్రతికూలత పెంచుతోంది..

యువతలో ఎదురవుతున్న మొత్తం మానసిక అనారోగ్య సమస్యల్లో 15--30% వరకు కేవలం అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌ను తరచుగా తీసుకోవడం వల్లేనని అధ్యయనం అంచనా వేస్తోంది. ఈ ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రధానంగా కుంగుబాటు లక్షణాలతోపాటు, భావోద్వేగ, మేధోపరమైన నియంత్రణ కోల్పోయే సమస్యలు తలెత్తుతున్నాయని గుర్తించారు. వీటి వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల మెరుగైన మానసిక ఆరోగ్య ఫలితాలు కనిపిస్తున్నట్లు తేలింది. ప్రాసెస్ చేసిన ఆహారంలో వాడే రసాయన మిశ్రమాల సంఖ్య, క్లిష్టత దశాబ్ద కాలంలో గణనీయంగా పెరిగాయని, ఇది మన శరీరంపై చూపే ప్రతికూల ప్రభావాన్ని మరింత పెంచుతోందని పరిశోధకులు పేర్కొంటున్నారు.

### అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ అంటే..

తయారీ కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఉత్పత్తి అయిన ఆహార పదార్థాలు. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు పరిమాణాలు చాలా ఎక్కువగా ఉంటాయి. సహజ ఆహార పోషకాలు చాలా తక్కువ. ఇవి సాధారణంగా ఐదు లేదా అంతకంటే ఎక్కువ పదార్థాల మిశ్రమంతో తయారవుతాయి. వీటిలో ఆహారాన్ని ఎక్కువ కాలం మన్నికగా ఉంచే ప్రిజర్వేటివ్స్; నూనె; నీటిని చిక్కటి, సమాన మిశ్రమంగా ఉంచే ఎమల్సిఫైయర్స్; తీపిని ఇచ్చే స్వీట్‌నర్స్; కృత్రిమ రంగులు, రుచులు ఉంటాయి.

### ఎవరెవరు ఎంత తింటున్నారు?

' ప్రపంచవ్యాప్తంగా: ఇంటర్నెట్ అందుబాటులో ఉన్న జనాభాలో 18--34 ఏళ్ల మధ్య ఉన్న వారిలో 54% మంది వారంలో ఎక్కువ రోజులు లేదా ప్రతిరోజూ అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారాలను తీసుకుంటున్నారు. 55 ఏళ్లు పైబడిన వారిలో ఇటువంటివారు కేవలం 26% ఉన్నారు. ' భారత్: యువతలో 44% మంది క్రమం తప్పకుండా ఈ ఫుడ్‌ను ఆస్వాదిస్తున్నారు. 55 ఏళ్లు పైబడిన వారిలో ఈ ఫుడ్‌ను ఆరగించేవారు 11% మాత్రమే.

### అలవాట్లను మార్చుకోగలిగితే..

భావోద్వేగ, మేధోపరమైన నియంత్రణ, మానసిక పటిమ.. ఇవి కేవలం వ్యక్తిగత శ్రేయస్సుకే కాకుండా పని ప్రదేశంలో ఉత్పాదకత, విస్తృత సామాజిక స్థిరత్వానికి పునాది వంటిది. ఇలాంటి సామర్థ్యాలను ఈ ఫుడ్ దెబ్బతీస్తోందని తాజా ఆధారాలు వెల్లడిస్తున్నాయి. అయితే యువతలో మానసిక ఆరోగ్యం క్షీణించడానికి దారితీస్తున్న పలు అంశాలను ఈ నివేదిక గుర్తించింది. వీటిలో చిన్న వయస్సులోనే స్మార్ట్‌ఫోన్ల వాడకం, బలహీనపడిన కుటుంబ బంధాలు, తగ్గుతున్న ఆధ్యాత్మికత, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహార వినియోగం ప్రధానమైనవి. వీటన్నింటిలో ఆహారపు అలవాట్లను మార్చుకోగలిగిన, ప్రభుత్వ విధానాల ద్వారా నియంత్రించగలిగే అంశంగా అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ ప్రత్యేకంగా నిలుస్తాయి.

# పాఠం - గుణపాఠం




పాఠ్యపుస్తకాల్లో కొన్నిటిని తొలగించటం, మార్చటం... అవి వివాదాస్పదం కావటం గత కొన్నేళ్లుగా కనబడుతోంది. కానీ ఈసారి జాతీయ విద్యాపరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) సీబీఎస్‌ఈ ఎనిమిదో తరగతి పిల్లల కోసం కొత్తగా విడుదల చేసిన సోషల్ సైన్స్ పాఠ్యపుస్తకం ఏకంగా న్యాయవ్యవస్థపై బాధ్యతా రహితమైన వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకుంది. ఈ వైనంపై మీడియాలో కథనం రావటం, వెనువెంటనే సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహించి నోటీసులు జారీచేయటం వంటి పరిణామాలతో ఆ పుస్తకాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు సంస్థ హడావిడిగా ప్రకటించింది. అసలు దీన్ని వెలువరించటంలోనే బోలెడంత బాధ్యతా రాహిత్యం కనబడుతుంది. ఈ పుస్తకం తాలూకు తొలి భాగం గత జూలైలో విడుదలైంది. వివాదాస్పదమైన ఈ రెండో భాగం విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటుండగా తీరిగ్గా సోమవారం విడుదలైంది. ఉపాధ్యాయులు సిలబస్ పూర్తిచేయటమైనా, స్వల్ప వ్యవధిలో అవగాహన చేసుకుని పిల్లలు పరీక్ష రాయటమైనా ఎలా సాధ్యమన్న ఇంగిత జ్ఞానం లేదు. ఇప్పుడున్న పాఠ్య పుస్తకాలు జాతీయ పాఠ్య ప్రణాళిక అమరిక(ఎన్‌సీఎఫ్) మార్గదర్శకాల పరిధిలో రూపొందగా, కొత్త పాఠ్య పుస్తకాలకు 2020లో కేంద్రం విడుదల చేసిన జాతీయ విద్యావిధానం(ఎన్‌ఈపీ) ఆధారం. పాఠ్య పుస్తకాల రచన తాడుపై నడక వంటిది. ఆ విన్యాసం తొట్రు పడకుండా,తొందర లేకుండా, అడుగడుగూ అంచనా వేసుకుంటూ లక్ష్యం దిశగా సాగాలి. సమ తౌల్యత దెబ్బతినకుండా చూసుకోవాలి. సమాచారాన్ని పోగేయటం పాఠ్యరచన అనిపించుకోదు. తాము ఏ తరగతి పిల్లల కోసం రచిస్తున్నామో, వారి వయసెంతో, మానసిక స్థాయి ఏమిటో అవగాహన ఉండాలి. నిష్పాక్షికత దాని ప్రాణం కావాలి. వాస్తవాన్ని ప్రతిబింబించే గణాంకాలను ఆధారంగా చేసుకోవాలి. మతం, కులం, జెండర్ వగైరా అంశాల్లో సున్నితంగా ఆలోచించాలి. సందర్భ శుద్ధి లేని ఉటంకింపులు తప్పుడు అభిప్రాయం కలిగిస్తాయన్న ఎరుక ఉండాలి. కానీ ఈ పాఠ్యాంశ రచనలో అపరిమితమైన స్వేచ్ఛ తీసుకున్నట్టు కనబడుతోంది. అది చదివితే వస్తునిష్ఠ కన్నా స్వీయ ఆలోచనలకూ, అభిప్రాయాలకే ప్రాధాన్యమిచ్చారన్న సంశయం కలుగుతుంది. అన్ని వ్యవస్థల్లోనూ లోపాలున్నాయి. అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటి జాడ్యాలు న్నాయి. అదే సమయంలో వాటిని ప్రక్షాళన చేసేందుకు అంతర్గత దిద్దుబాటు యంత్రాంగాలు పనిచేస్తున్నాయి. తమ ప్రతిష్ఠ మసకబారకుండా చర్యలు తీసుకోవటం కన బడుతుంది. అవి చాలినంతగా లేకపోవచ్చు. వాటిని నిష్పాక్షిక దృష్టితో చర్చిస్తే వేరుగా ఉండేది.

కానీ కార్యనిర్వాహక, శాసన వ్యవస్థల మాటెత్తకుండా న్యాయ వ్యవస్థ మాత్రమే ఇలాంటి క్లేశాలతో నిండివున్నదని చెప్పడం విద్యార్థుల్లో ఎలాంటి అభిప్రాయం కలగ జేస్తుందన్న ఆలోచన పాఠ్య రచయితలకు లేకుండా పోయింది. రాజ్యం ఏ విధంగా పని చేస్తుంటుందో, భిన్న వ్యవస్థలు ఏ పరమార్థం కోసం ఏర్పడ్డాయో పన్నెండేళ్ల పిల్లలకు చెప్పవలసి ఉండగా న్యాయవ్యవస్థ ఒక్కదాని గురించే చర్చిస్తూ అది అవినీతిమయం అయిందనీ, దిద్దుబాటు చర్యలు లేనేలేవన్న అభిప్రాయం కలగజేస్తే పిల్లల్లో ఒక విధమైన నిరాశకు దారితీయదా? ఆ పుస్తకాన్ని పిల్లలు మాత్రమే కాదు... వారి కుటుంబ సభ్యులు సైతం చదువుతారు. ఇష్టానుసారం రచించిన ఇలాంటి పాఠ్యాంశాలు అంతిమంగా ప్రజల్లో న్యాయవ్యవస్థపై అపనమ్మకాన్నీ, అవిశ్వాసాన్నీ కలిగిస్తాయని ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించటం ఇందువల్లనే! ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థ పనితీరైనా పరిశీలనకూ లేదా విమర్శకూ అతీతం కాదు. కానీ ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం కించపరచాలని చూడటం క్షమార్హం కాదు. నిజానికి న్యాయవ్యవస్థకు సంబంధించి ఇంతవరకూ ఉన్న పాఠ్యాంశం అది పనిచేసే తీరునూ, ప్రాథమిక హక్కుల్ని కాపాడటానికి అది చేస్తున్న కృషినీ అందుకుసంబంధించిన కేసుల ప్రస్తావనతో అవగాహన కలిగించే ప్రయత్నం చేసింది. ఆ వ్యవస్థకెదురవుతున్న సవాళ్లను వివరించింది. దాన్ని అపభ్రంశం చేయటం తప్ప కొత్త పాఠ్యాంశం సాధించిందేమిటి? జవాబుదారీతనం లేకుండా, చిత్తశుద్ధి కలికానికైనా కనబడకుండా చేసే రచనలు అనర్థదాయకమని ఇప్పటికైనా ఎన్‌సీఈఆర్‌టీ తెలుసు కోవటం మంచిది.

# స్కామ్ కథ కంచికేనా?



కథలన్నీ కంచికి చేరతాయో లేదోగానీ... రాజకీయ ప్రయోజనాలనాశించి పెట్టే కేసులన్నీ, సీబీఐ, ఈడీల సుదీర్ఘ దర్యాప్తు అనంతరం గాలికి కొట్టుకుపోతున్నాయి. ఆ వరసలో ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు తాజా ఉదాహరణ. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాలతోపాటు 23 మందిపై అవినీతి, కుంభకోణం ఆరోపణలు చేస్తూ 2022లో సీబీఐ దాఖలు చేసిన కేసులో అందరూ నిర్దోషులని ఢిల్లీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు సీబీఐకి చెంపపెట్టు. పనిలో పనిగాతెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకు ఆయన కుమార్తె, తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు కవితను కూడా నిందితురాలిగా చేర్చారు. ఆమె సైతం ఇప్పుడు నిర్దోషిగా తేలారు. 2021లో ఢిల్లీ ప్రభుత్వం కొందరికి లబ్ధి చేకూరేలా మద్యం విధానం తీసుకొచ్చిందంటూ ఈ కేసు అల్లారు. అధికారంలో కొచ్చిన ఏ రాజకీయ పక్షమైనా అమల్లో ఉన్నవాటిని కాదని, తమ ఆలోచనలకు అనుగుణంగా కొత్త విధానాలు ప్రవేశపెడుతుంది. అవన్నీ సరైనవి కాకపోవచ్చు. వాటి వెనక స్వీయ ప్రయోజనాలుండొచ్చు. ఆ నిర్ణయాల పర్యవసానంగా ఖజానా నష్టపోతే, ప్రజల ప్రయో జనాలు దెబ్బతింటే చర్యలు తీసుకోవాల్సిందే. వాటినెవరూ ప్రశ్నించరు. కానీ అందుకు తగిన మౌలిక ఆధారాలు, ప్రాతిపదిక ఉండాలి. విధానం మార్చడం దానికదే ఒక కుంభ కోణంగా చిత్రించటం, ఆ పేరిట కేసులు, అరెస్టులతో వేధించటం, ఏళ్ల తరబడి దర్యాప్తు, చివరకు నిరూపించలేక న్యాయస్థానాలతో చీవాట్లు తినడం ఏం మర్యాద? ఇందువల్ల దర్యాప్తు సంస్థల విశ్వసనీయత దెబ్బతినడం లేదా? తాత్కాలికంగా మీడియాలో భారీ యెత్తున ప్రచారం జరగొచ్చు. నిప్పు లేనిదే పొగ రాదని జనం అభిప్రాయపడేలా చేయొచ్చు. ఎన్ని చేసినా ఆరోపణల్ని రుజువు చేయటం అంతిమంగా దర్యాప్తు సంస్థ బాధ్యత. పత్రికల్లో రోజుల తరబడి పతాక శీర్షికలు ఆక్రమించి, టీవీ చానెళ్లలో గంటల తరబడి చర్చలకు కారణమైన కేసులు చివరకు దూదిపింజెల్లా తేలిపోవటం, గాలి పోగేయటం తప్ప ఇందులో ఆవగింజంతైనా వాస్తవం లేదని తేలడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇక ఈ కేసుల్ని ఆధారం చేసుకుని సామాజిక మాధ్యమాల్లో ఎవరికివారు ఇష్టానుసారం వ్యాఖ్యా నాలు చేయటం, అవమానించేలా శీర్షికలు పెట్టడం మరో ప్రహసనం. ఎవరికీ తెలియని 'సౌత్ గ్రూప్'ను సృష్టించి, దానికి లబ్ధి కలిగేలా కేజ్రీవాల్ ప్రభుత్వం కొత్త మద్యం విధానం తెచ్చిందని, ఇందులో రూ. 100 కోట్లు చేతులు మారాయని ఆరోపిస్తూ అప్పటి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సీబీఐ విచారణకు ఆదేశించారు. 2023 ఫిబ్రవరిలో మనీశ్ సిసోడియానూ, 2024 మార్చిలో కవితనూ, కేజ్రీవాల్‌నూ అరెస్టు చేశారు. అన్ని కేసుల్లో మాదిరే ఇక్కడ కూడా మనీశ్ సన్నిహితుడు దినేశ్ అరోరా, ఏపీకిచెందిన మాగుంట రాఘవరెడ్డి, శరత్ చంద్రారెడ్డి వంటివారిని అప్రూవర్లుగా మార్చుకున్నారు. ఈ ముగ్గురూ పూసగుచ్చినట్టు చెప్పారంటూ లీకులిచ్చారు. కానీ అలా అంటే సరిపోదు... వాటిని ధ్రువపరిచే సాక్ష్యాలుండాలి. కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపిస్తే కాదు... అంత మొత్తం ఎలా ప్రయాణించిందో, ఏయే ఖాతాలకు మళ్లిందో చూపాలి. అడుగడుగునా ఆధారాలుండాలి. ఫలానా అంశాలు రాబట్టామని ఏకరువు పెట్టినంత మాత్రాన కుదరదు. వాటిమధ్య పరస్పర సంబంధాన్ని సందేహాతీతంగా రుజువు పరచాలి. ఆ సంగతలా ఉంచి కనీసం అవినీతి నిరోధకచట్టం సెక్షన్ 7, 13 కింద ఆరోపించిన లంచం ఆరోపణల్ని కూడా సీబీఐ ప్రాథమికంగా నిరూపించలేకపోయింది. అందుకే కాబోలు దర్యాప్తు అధికారిపై శాఖాపరమైన చర్యకు కోర్టు ఆదేశించింది. అయితే ఈ కేసులో సీబీఐ అప్పీలుకెళ్లింది. అంటే ఈడీ దర్యాప్తు ఇంకా సాగుతూనేఉంటుందనుకోవాలి. కాకపోతే ఇందులో అవినీతిపరుడిగా ముద్రపడిన కేజ్రీవాల్‌నిరుడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయారు. నిందితులంతా కారాగారవాసంతో సహా మూడున్నరేళ్లపాటు నానా కష్టాలు పడ్డారు. బహుశా వారిని ఆర్థికంగా కూడాకుంగదీసి ఉండొచ్చు. కానీ దర్యాప్తు పేరిట ప్రజాధనం, న్యాయస్థానాల విలువైన సమయం వృథా కావటం మాటేమిటి? ప్రజాస్వామ్యంలో ఇలాంటి ధోరణులు కొనసాగనీయటం అవాంఛనీయం, ప్రమాదకరం.

# ఈ లక్షణాలు షుగర్?

## వ్యాధికి సంకేతాలు కావొచ్చు... జాగ్రత్త!



మారిన జీవన శైలితో చాలా మందిలో మధుమేహం సమస్య

మొదట్లో దీనిని గుర్తించలేక తీవ్ర అనారోగ్యాల బారినపడుతున్న ప్రజలు

కొన్ని లక్షణాలను గుర్తించి జాగ్రత్త పడాలని సూచిస్తున్న నిపుణులు

మారిన ఆహార అలవాట్లు, సరిగా నిద్ర లేకపోవడం, శరీరానికి వ్యాయామం లేకపోవడంతో చాలా మంది షుగర్ (మధుమేహం) బారిన పడుతున్నారు. ఇది సైలెంట్ కిల్లర్. పైకి కనబడకుండానే శరీరాన్ని గుల్ల చేసే మహమ్మారి. మధుమేహం ఉన్నవారికి తరచూ మూత్రం రావడం, ఎప్పుడూ దాహంగా అనిపిస్తుండటం వంటి కొన్ని లక్షణాలు ఉంటాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ మధుమేహానికి మరికొన్ని లక్షణాలు కూడా ఉంటాయని... వాటిని గమనిస్తే, ముందే జాగ్రత్త పడవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

### చర్మంలో మార్పులు

మధుమేహం బారినపడిన వారి చర్మంలో మార్పులు వస్తాయి. చర్మంపై నల్లటి ప్యాచ్ లు ఏర్పడతాయి. ముఖ్యంగా చర్మం ముడత పడే భాగాలైన మెడ వెనుక, బాహుమూలాలు, జననేంద్రియాల వంటి చోట చర్మం నల్లగా, మందంగా, గరుకుగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.



తరచూ ఇన్ఫెక్షన్లు సోకుతుండటం రక్తంలో అధికంగా చక్కెర స్థాయిలు ఉంటే... శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ పనితీరు దెబ్బతింటుంతతదని నిపుణులు చెబుతున్నారు. దీనితో మధుమేహం బారినపడినవారు తరచూ ఇన్ఫెక్షన్లకు లోనవుతుంటారు. ముఖ్యంగా మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, స్కిన్ ఇన్ఫెక్షన్లు వంటివి తరచూ వస్తుంటాయి. జలుబు కూడా త్వరగా వస్తుందని వివరిస్తున్నారు. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తుంటే... వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### చిగుళ్ల నుంచి రక్తం కారడం...

దంతాలు, చిగుళ్ల మధ్య సందు పెరగడం, చిగుళ్ల నుంచి తరచూ రక్తం కారడం, నోటి దుర్వాసన వంటివి 'పెరియోడాంటైటిస్' అనే వ్యాధి లక్షణాలు. మధుమేహం ఉన్నవారిలో ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వారు వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

### కంటి చూపులో మార్పులు...

రక్తంలో షుగర్ స్థాయిలు తరచూ హెచ్చుతగ్గులకు గురవుతుండటం వల్ల కంటి చూపులో మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. దృశ్యం మసకగా కనిపించడం, సరిగా ఫోకస్ చేయలేకపోవడం వంటివి అకస్మాత్తుగా మొదలవుతాయని సూచిస్తున్నారు. ఇలాంటప్పుడు నిర్లక్ష్యంగా ఉంటే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉంటుందని... తగిన పరీక్షలు చేయించుకుని, మందులు వాడాలని స్పష్టం చేస్తున్నారు.

### వినికిడిలో మార్పులు...

మధుమేహం, అధిక రక్తపోటు కారణంగా చెవి అంతర్భాగంలోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఉన్నట్టుండి వినికిడికి సంబంధించిన మార్పులు తలెత్తుతాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల ధ్వనులు సరిగా వినపడవని చెబుతున్నారు. మధుమేహానికి సంబంధించిన ఇతర లక్షణాలు కూడా ఉంటే... ముందు జాగ్రత్తగా పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### మానసిక స్థితిలో మార్పులు...

మధుమేహం కేవలం శారీరకంగానే కాదు మానసికంగా కూడా సమస్యలను తెస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రక్తంలో షుగర్ స్థాయిలు తరచూ మారిపోతుండటం వల్ల... ఉన్నట్టుండి మూడ్ మారిపోతుండటం (మూడ్ స్వింగ్), చిరాకు, కోపం, దేనిపైనా సరిగా దృష్టిపెట్టలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరిస్తున్నారు.

### తరచూ తిమ్మిర్లు రావడం...

చూడటానికి చిన్న సమస్యే అయినా తరచూ కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు రావడం, సూదులతో గుచ్చుతున్నట్టుగా ఇబ్బంది అనిపించడం కూడా మధుమేహం లక్షణాలేనని నిపుణులు చెబుతున్నారు.

### ఈ విషయం మాత్రం మరవొద్దు

పైన చెప్పినవన్నీ మధుమేహం లక్షణాలే అయినా... మరికొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు, వ్యాధుల కారణంగా కూడా తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల ఈ లక్షణాలు కనిపించగానే మధుమేహం అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు. అలాగని ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, వైద్య పరీక్షలు చేయించుకుని సమస్యను గుర్తించాలని, మందులు వాడాలని స్పష్టం చేస్తున్నారు.

# రోజుకు అరగంట వ్యాయామంతో జ్ఞాపకశక్తి మెరుగు:

తాజా అధ్యయనంలో వెల్లడి

లండన్ యూనివర్సిటీ కాలేజీ శాస్త్రవేత్తల తాజా అధ్యయనం

50 నుంచి 83 ఏళ్ల వయసున్న 76 మందిపై అధ్యయనం

రోజుకు అరగంట వ్యాయాయం, ఆరు గంటల నిద్ర తర్వాత జ్ఞాపశక్తి మెరుగైనట్టు గుర్తింపు

ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ బిహేవియరల్ న్యూట్రిషన్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ'లో అధ్యయన వివరాలు



క్రమం తప్పకుండా చేసే వ్యాయామంతో ఒనగూరే ప్రయోజనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రతి రోజూ చేసే వ్యాయామం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతోపాటు టైప్2 డయాబెటిస్ వంటివాటిని దూరంగా ఉంచుతుంది. శరీర బరువును కూడా అదుపులో పెట్టుకోవచ్చు. అయితే, కేవలం అరగంటపాటు వ్యాయామం .. బ్రిస్క్ వాకింగ్, సైక్లింగ్, డ్యాన్సింగ్ వంటివి చేయడం ద్వారా మధ్యవయసు వారు తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. గంటల తరబడి వ్యాయామం తర్వాత వారి జ్ఞాపకశక్తి మెరుగవుతుందని గత అధ్యయనాలు చెప్పినప్పటికీ అది ఎంతకాలం అన్న విషయంలో స్పష్టత లేదు. తాజాగా 'ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ బిహేవియరల్ న్యూట్రిషన్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ'లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. సగటున 50 నుంచి 83 ఏళ్ల మధ్య వయసున్న వారు మధ్యస్థం నుంచి కఠినమైన వ్యాయామం తర్వాత వారి మెదడు చురుకుదానాన్ని పొంది, జ్ఞాపకశక్తిలో గణనీయమైన మార్పును శాస్త్రవేత్తలు గుర్తించారు. తక్కువ సేపు కూర్చోవడం, ఆరుగంటలు, అంతకుమించి హాయిగా నిద్రపోవడం ద్వారా ఒక రోజల్లా వారిలో జ్ఞాపకశక్తి మెరుగైనట్టు లండన్ యూనివర్సిటీ కాలేజీ శాస్త్రవేత్తలు తెలిపారు. మొత్తం 76 మందిపై 8 రోజులపాటు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాన్ని వారు గుర్తించారు. రోజుకు అరగంటపాటు వ్యాయాయం, కంటి నిండా నిద్ర తర్వాత వారి జ్ఞాపకశక్తిని పరీక్షించేందుకు ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించగా మంచి స్కోరు సాధించినట్టు అధ్యయనకారులు తెలిపారు.




## సరైన పోషకాహారం లేక రక్తహీనతతో బాధపడుతున్నవారు ఎందరో...

## ముఖ్యంగా స్త్రీలలో రక్త హీనత సమస్య మరింత ఎక్కువ

## కొన్ని రకాల పళ్లను తరచూ తీసుకుంటే ప్రయోజనం ఉంటుందంటున్న నిపుణులు

మన ఆహార అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయి. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ తినడం ఎక్కువైంది. పైగా ఆల్కాహాల్ వంటి అలవాట్లతో మనం తినే ఆహారం నుంచి పోషకాలు శరీరానికి అందకుండా పోతున్నాయి. దానితో చాలా మందిలో ఐరన్ లోపం ఉంటోంది. ఇది రక్త హీనత సమస్యకు దారి తీస్తోంది. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య అధికం. రక్త హీనత కారణంగా శరీరంలో నిస్సత్తువ ఆవహిస్తుంది. రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అందువల్ల మనం తీసుకునే ఆహారంలో భాగంగా కొన్ని రకాల పళ్లను చేర్చుకుంటే... ఐరన్ లోపం నుంచి బయటపడొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలివిగో...

మల్బరి పళ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా మాంసాహారం తీసుకోనివారికి ఇవి ఎక్కువ ప్రయోజనకరం. ప్రతి 100 గ్రాముల మల్బరి పళ్లలో 2.6 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. రైజిన్స్ (ఎండు ద్రాక్ష)లలో ప్రతి వంద గ్రాములకు 1.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోనూ చక్కెరలు ఎక్కువ. అయితే వీటి విషయంలో మధుమేహం వంటివి ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ప్రతి వంద గ్రాముల ఖర్జూరాలలో 0.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో సహజ చక్కెరలు ఎక్కువ. ఉదయం పూట స్నాక్స్ గా తీసుకుంటే బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్స్ తోనూ ఐరన్ బాగానే అందుతుంది. ప్రతి వందగ్రాములకు 0.5 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. పుచ్చకాయ (వాటర్ మెలన్)లో ఐరన్ ఎక్కువే. ప్రతి 100 గ్రాముల వాటర్ మెలన్ లో 0.4 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. పైగా శరీరానికి అదనపు పోషకాలు కూడా అందుతాయి. ప్రతి వంద గ్రాముల దానిమ్మ గింజల్లో 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. అంతేకాదు విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువ. ఇవి శరీరం ఐరన్ ను బాగా సంగ్రహించేందుకు తోడ్పడుతాయి. కివీ పళ్లలోనూ ప్రతి వంద గ్రాములకు 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో విటమిన్ సీ చాలా ఎక్కువ. అంజీర్ (ఫిగ్స్)లో ప్రతి వంద గ్రాములకు 0.2 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోని ఫైబర్, ఇతర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. ఇదే ఎండబెట్టిన అంజీర్ లో ఐరన్ మరింత ఎక్కువగా లభిస్తుంది. ఎండబెట్టిన (డ్రై) ఆప్రికాట్స్ లో ప్రతి వంద గ్రాములకు 2.7 గ్రాముల ఐరన్ లభిస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఐరన్ శరీరానికి బాగా అందేలా తోడ్పడతాయి.




## మారిన జీవన శైలితో చాలా మందిలో ఊబకాయం సమస్య

## ముఖ్యంగా పొట్ట, నడుము చుట్టూ పేరుకుపోతున్న కొవ్వుతో ఇబ్బందులు

## కొన్ని రకాల పళ్లలోని పోషకాలు, రసాయన సమ్మేళనాలతో ఆ కొవ్వు కరుగుతుందంటున్న ఆరోగ్య నిపుణులు

## డైటింగ్, వ్యాయామంతోపాటు వీటిని అదనంగా చేర్చుకుంటేనే ప్రయోజనమని స్పష్టీకరణ

మారిన జీవన శైలితో చాలా మంది బరువు పెరిగిపోతున్నారు. ముఖ్యంగా పొట్టచుట్టూ, నడుము వద్ద కొవ్వు పేరుకుపోతోంది. ఊబకాయం ముసురుకుంటోంది. అలాంటివారు బరువు తగ్గేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మొత్తంగా బరువు తగ్గినా... పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు (బెల్లీ ఫ్యాట్) తగ్గడం మాత్రం కష్టమే. అయితే కొన్ని రకాల పళ్లను రోజూ మన ఆహారంలో చేర్చుకుంటే... బెల్లీ ఫ్యాట్ ను కరిగించడానికి తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొత్తంగా బరువు తగ్గడానికి కూడా వీలవుతుందని సూచిస్తున్నారు. అయితే డైటింగ్, వ్యాయామంతోపాటు అదనంగా ఈ పళ్లను తీసుకుంటేనే ప్రయోజనమని... వాటిని మానేస్తే లాభం ఉండదని స్పష్టం చేస్తున్నారు.



బెర్రీ జాతికి చెందిన పళ్లు... దానిమ్మ

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీలు వంటి బెర్రీ జాతికి చెందిన పళ్లలో, దానిమ్మ పళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఎక్కువ. ఇవి జీర్ణవ్యవస్థను సరిదిద్దుతాయి. కొవ్వు తగ్గే ప్రక్రియను వేగవంతం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు వాటి గ్లైసిమిక్ ఇండెక్స్ కూడా తక్కువని వివరిస్తున్నారు. ఇక దానిమ్మలోని పాలీఫెనాల్స్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయని చెబుతున్నారు.

### యాపిల్స్...

యాపిల్స్ లో ఫైబర్ ఎక్కువగా, కేలరీలు తక్కువగా ఉంటాయని.. దీనితో కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుందని, శరీరానికి శక్తి తక్కువగా అందుతుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్స్ లో ఉండే పెక్టిన్ అనే ప్రత్యేకమైన ఫైబర్ ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గించి, ఆకలిని నివారిస్తుందని వివరిస్తున్నారు.

### అవకాడోలు...

వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, ఇతర రసాయన సమ్మేళనాలు శరీరంలో ఇన్ ఫ్లమేషన్‌ను తగ్గించి, కొవ్వులను కరిగించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### నారింజ పళ్లు...

వీటిలో కేలరీలు తక్కువ, విటమిన్ సీ చాలా ఎక్కువని... శరీరంలో జీవక్రియలను వేగవంతం చేసి కొవ్వు తగ్గేందుకు తోడ్పడుతాయని నిపుణులు చెబుతున్నారు. నారింజ పళ్లలో అధికంగా ఉండే ఫైబర్... కడుపు నిండుగా ఉన్న భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుందని వివరిస్తున్నారు. బొప్పాయిలోని పాపైన్ అనే ఎంజైమ్ మన జీర్ణ వ్యవస్థను సరిదిద్ది, పొట్టచుట్టూ ఉన్న కొవ్వును తగ్గించేందుకు దోహదపడుతుందని వివరిస్తున్నారు.

దబ్బపండు (గ్రేప్ ఫ్రూట్)లో ఉండే ఎంజైమ్ లు శరీరంలో షుగర్ స్థాయిలు, ఇన్సులిన్ విడుదలను నియంత్రిస్తాయని.. కొవ్వు కరిగేందుకు తోడ్పడుతాయని నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ (వాటర్ మెలన్)లో ఉండే అర్జినైన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని వివరిస్తున్నారు. పైనాపిల్ లో ఉండే బ్రమెలీన్ ఎంజైమ్ మన జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపర్చి, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుందని... కొవ్వు తగ్గేందుకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ www.localguidenews.com



# సైకిల్‌పై సాహస యాత్ర.. జర్మనీ యువకుడి అరుదైన ప్రయాణం



కళ్యాణదుర్గం:ప్రపంచాన్ని చుట్టివచ్చే లక్ష్యంతో జర్మనీకి చెందిన యువకుడు మ్యాక్స్ (36) సైకిల్‌పై సాగిస్తున్న సాహస యాత్ర స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. సంవత్సరం కాలంగా కొనసాగుతున్న తన ప్రయాణంలో భాగంగా ఆదివారం కళ్యాణదుర్గం నియోజకవర్గం కందుకూరు మండలం నుంచి కదిరిదేవరపల్లి వైపు ఆయన ప్రయాణించారు.గ్రామస్తులు ఆపి మాట్లాడగా, సైకిల్ ప్రయాణం తనకు ఎంతో ఇష్టమని, దేశాలురాష్ట్రాలుగ్రామాలను ప్రత్యక్షంగా చూసి అక్కడి సంస్కృతి, జీవన విధానాన్ని తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ యాత్రను ప్రారంభించానని తెలిపారు. అనుభవాల కోసం, కొత్త పరిచయాల కోసం ఈ ప్రయాణం కొనసాగిస్తున్నానన్నారు.ఇక్కడి నుంచి మంత్రాలయంకు వెళ్లి, అక్కడి నుంచి పూణేకు చేరుకుంటానని చెప్పారు. మ్యాక్స్ ధైర్యసాహసాలను గ్రామస్తులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది:కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల నియోజకవర్గం 2026.మార్చి.1:అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారంపై ఇప్పటికే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ రోజు పూసపాటిరేగ మండలం వెంపడం గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ఈ విషయాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి, నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని తెలిపారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి సన్యాసినాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జులు పిన్నింటి శ్రీనివాసరావు, దొంగ భూలోక, టిడిపి నాయకులు ఇజ్జిరోతు ఈశ్వరరావు, కొరటాల ప్రసాద్ రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 వ వార్డులో టౌన్ ఇంచార్జ్ డా చిక్కాల వరలక్ష్మి అధ్యక్షతన జనసేన ఉద్యమీ మెంబర్షిప్



కాకినాడ జిల్లా పిఠాపురంపిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనలతో పిఠాపురం జనసేన పార్టీ టౌన్ ఇంచార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మి రమణారావు మరియు వైస్ ఇంచార్జ్ బాలిపల్లి అనిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం 15వ వార్డ్ మోహన్ నగర్ వార్డ్ ఇంచార్జ్ కాకి సింహాద్రి వార్డు కమిటీ సభ్యులు అధ్యక్షతన వార్డు పరిశీలన మరియు ఉద్యమి సభ్యత్వం పై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా టౌన్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వరలక్ష్మి రమణ రావు మాట్లాడుతూ జనసేన మెంబర్షిప్ డ్రైవ్ మరియు మెంబర్ టు లీడర్షిప్ యొక్క ఆవశ్యకతను తెలుపుతూ జీవితానికి భద్రత అవసరం అని అది జనసేన ద్వారా వస్తుందని అన్నారు. దీని ద్వారా మీ సమస్యలను మీరే పరిష్కరించే దిశగా జనసేన పార్టీ ముందుకు తీసుకెళుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 15వ వార్డు ఇంచార్జ్ కాకి సింహాద్రి,కోలా వీరబాబు,వార్డు మెంబర్స్ వి.శివ, ఎం.లోవరాజు,కె.సత్యవేని,జి.వీరబాబు,గణేష్,జి.దుర్గాప్రసాద్,శివసూర్య,జనసేన నాయకులు, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.


## టౌన్ ఇంచార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మీ టిడ్కో ప్లాట్స్ లో సమస్యల పరిష్కారానికి పర్యటన



కాకినాడ జిల్లా పిఠాపురం పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జనసేన పార్టీ పిఠాపురం టౌన్ ఇంచార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మి రమణారావు 30 వార్డుల పర్యటనలో 15వవార్డ్ మోహన్ నగర్ పర్యటన అనంతరం మరియు టిడ్కో ఇల్లులు ప్లాట్స్ ను సందర్శించి ఆ ప్లాట్స్ లో సమస్యలను అక్కడ నివసిస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె ప్రధాన సమస్య డ్రైనేజీ వ్యవస్థ మరియు అపార్ట్మెంట్స్ లో లీకేజ్ వంటి సమస్యలు ఉన్నాయని అలాగే బ్యాంకు వారు ఈఎంఐ లను సక్రమంగా చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపి వారి సమస్యలను తీర్చడం జరుగుతుందని ఈ సమస్యలన్నీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని వెనువెంటనే ప్రతి సమస్య పైన పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.టిడ్కో లబ్ధిదారులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గెలిపించుకున్నాం ఆయన మా సమస్యలు తీరుస్తారని నమ్మకం మాకు ఉందని అందుకొరకే జనసేన పార్టీ ప్రజల కోసం పోరాడుతుందని మా సమస్యలపై పరిష్కారం చూపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 15వ వార్డు ఇంచార్జ్ కాకి సింహాద్రి,కోలా వీరబాబు,వనంవీరబాబు,ఎస్.వెంకటేశ్వరరావు,బోచులశ్రీను,దుర్గాప్రసాద్,వార్డు మెంబర్స్ వి.శివ, ఎం.లోవరాజు,కె.సత్యవేని,జి.వీరబాబు,గణేష్,జి.దుర్గాప్రసాద్,శివసూర్య,జనసేన నాయకులు, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడికి 'ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్' అండ:

### తన వంతుగా రూ. 34,780 ఆర్థిక సాయం చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ చైర్మన్ బద్దే నాయక్ ఎల్



కళ్యాణదుర్గం ఇంచార్జ్ బి గోవిందు మార్చ్ 1:కళ్యాణదుర్గం,ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరోసారి నిరూపించుకున్నారు.కంబదూరు మండలం పి.వెంకటాంపల్లి గ్రామానికి చెందిన గుజ్జల కరియప్ప అనే వ్యక్తికి ఆరు నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో, ఆయన కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయింది. గుజ్జల కరియప్ప అనారోగ్యానికి గురైనప్పటి నుండి అనంతపురం పట్టణంలోని సన్ రే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే ఉన్న ఆస్తులు అమ్మి, అప్పులు చేసి చికిత్స చేయించామని, ఆర్థిక భారం మితిమీరిపోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కావాలంటే కట్టాల్సిన రూ. 34,780/- బకాయి చెల్లించలేని స్థితిలో వారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించారు.

### ట్రస్ట్ స్పందన :

కుటుంబ దీనస్థితిని గమనించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ తక్షణమే స్పందించింది. ఆసుపత్రి యాజమాన్యం పేరు మీద రూ. 34,780/- చెక్కును అందజేసి, బకాయిలను క్లియర్ చేయడమే కాకుండా గుజ్జల కరియప్ప ని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయించి క్షేమంగా ఇంటికి పంపించారు.ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు సురేష్ కుమార్ (ట్రస్ట్ వైస్ చైర్మన్)హరీష్ (కార్యదర్శి)అబ్దుల్ వాహబ్ సభ్యులు: తిప్పేస్వామి, మహేష్, రాము, ఓబులేష్, రామాంజినేయులు.తమ కష్టకాలంలో అండగా నిలిచిన ట్రస్ట్ సభ్యులకు గుజ్జల కరియప్ప కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు.

## భీభత్సం: కళ్యాణదుర్గం వద్ద కారు-ఆర్టీసీ బస్సు ఢీ..

# ముగ్గురు కర్ణాటక వాసుల దుర్మారణం!

### ప్రమాద దృశ్యాలు పైన చూడవచ్చు

కళ్యాణదుర్గం :అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం గూబనపల్లి సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వెళ్తున్న కారు మరియు ఆర్టీసీ బస్సు ఒకదానికొకటి బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఒక మహిళ ఉన్నట్లు సమాచారం.ప్రమాద వివరాలు:అందిన సమాచారం మేరకు, కర్ణాటక రిజిస్ట్రేషన్ కలిగిన మారుతి టూర్ ఎస్ (మారుతి టూర్ ఎస్ ) కారు మరియు ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జయింది. మృతులంతా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు.

### కారు వివరాలు(ఆర్.సి ఎక్స్‌ట్రాక్ట్ ఆధారంగా):

ఎల్ వాహన నంబర్: కె.ఏ 01 ఏ.హెచ్ 9760 యజమాని పేరు: హనుమంత సి(హనుమంతు సి)

చిరునామా: బెంగళూరు (జె.పి నగర్, 8వ ఫేజ్)రిజిస్ట్రేషన్ కార్యాలయం: బెంగళూరు సెంట్రల్ ఆర్టీవో

### కన్నీరు మున్నీరుగా బంధువులు:

సంతోషంగా ప్రయాణం సాగిస్తున్న ఆ కుటుంబంలో ఈ ప్రమాదం తీరని శోకాన్ని నింపింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆరా తీస్తున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### గమనిక:

అతి వేగం ఆయువు తీస్తుంది. రహదారి నిబంధనలు పాటించండి, ప్రాణాలను కాపాడుకోండి





## 2029లో కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు..



దేవరకద్ర 2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కావడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు అన్నారు. ఆయన ఆదివారం ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ తో మాట్లాడారు వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం మళ్లీ ఖాయమని ఆయన అన్నారు. బీసీల పట్ల రాహుల్ గాంధీ అనుకూలంగా ఉన్నారని ఆయన అన్నారు. వికారాబాద్లో సోమవారంజరిగే రాహుల్ గాంధీ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## 12 వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తా.. మున్సిపల్ వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డి ..



దేవరకద్ర మార్చ్ 1 దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 12 వార్డ్ అభివృద్ధి కోసం తాను నిరంతరంగా కృషి చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, అన్నారు. ఆయన ఆదివారం ఆర్టిఐ న్యూస్ తో మాట్లాడారు. ఎన్నికల్లో తనను వార్డ్ కౌన్సిలర్గా గెలిపించినందుకు ప్రజలకు ఆయ న కృతజ్ఞతలు తెలిపారు. వార్డ్ లో ఏ సమస్యలు ఉన్నా కూడా వాటిని అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. వార్డ్ అభివృద్ధి కోసం తనకు అందరు కూడా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. తాను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.

## గ్రామ అభివృద్ధికి ముందడుగు

## కేశవపట్నంలో రోడ్డు విస్తరణకు శ్రీకారం

కరీంనగర్ జిల్లా, ప్రతినిధి:శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామంలో రోడ్డు వెడల్పు కార్యక్రమానికి ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు.గ్రామ అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, స్వచ్ఛందంగా గ్రామపంచాయతీ ముందుకు వచ్చి రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలాన్ని అందించేందుకు అంగీకరించిన ఇళ్ల గోడలనే తొలగిస్తున్నట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ విజయ్, వార్డ్ సభ్యులు కిరణ్, సుధాకర్, మొహినుద్దీన్, గ్రామస్తులు శ్రీనివాస్, తిరుపతి తదితరులు కలిసి ప్రారంభించారు. పూర్తి స్థాయిలో రోడ్డు వెడల్పు పనులను త్వరలోనే పూర్తి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన డీజీపీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 01(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిర్వహణలో మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.పోలీసు సిబ్బంది సంక్షేమం, వాహనాల నిర్వహణలో సౌలభ్యం కల్పించడం లక్ష్యంగా ఈ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలకు చెందిన అధికారిక వాహనాల ఇంధన అవసరాలను ఈ ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా సకాలంలో, నాణ్యమైన సేవలతో తీర్చనున్నట్లు వెల్లడించారు.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో అత్యాధునిక సదుపాయాలతో ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంధన సరఫరాలో పారదర్శకత, సమయపాలన, సమర్థవంతమైన నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీలు కవిత,అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం, అదనపు ఏసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, యం. టి. ఏసీపీ అంతయ్య, సురేంద్ర, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి, పిట్టల వెంకన్న, ఇండియన్ అయిల్ టెరిటోరియల్ ఇంచార్జ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించిన డీజీపీ



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 01(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరమ్మతులు చేసి అభివృద్ధి చేసిన పోలీస్ అతిథి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి.శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సాయంత్రం హన్మకొండ పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న డిజిపి వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిజిపి అనంతరం పునరుద్ధరించిన ఆధునిక సదుపాయాలతో రూపొందించిన పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించారు.పోలీస్ శాఖ అధికారుల, అతిథుల వసతి సౌకర్యాలను మెరుగుపరచే దిశగా ఈ అతిథి గృహం పునర్నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో రూపొందించిన ఈ అతిథి గృహం భవిష్యత్‌లో శాఖకు మరింత ఉపయోగకరంగా ఉండనుందని డిజిపి తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, శుభం నాగ్, అదనపు డీసీపీ లు రవి, శ్రీనివాస్, సురేష్ కుమార్, తో పాటు ఏసీపీలు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మాదిగ అమరవీరులకు ఘన నివాళి తో జోహార్లు అర్పించిన భీమదేవరపల్లి మాదిగ నాయకులు



**జీవితాంతం రుణపడి ఉంటుంది .**
**జోహార్లు మాదిగ అమరవీరులకు..!**
**జోహార్లు ఎస్సీ వర్గీకరణ పోరులో**
**అసువులు బాసిన దండోరా**
**ముద్దుబిడ్డలకు..!!**

భీమదేవరపల్లి మండలం ఎం ఆర్ పి ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం - పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు... కన్నీటి నివాళులు.అది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చింది. ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు . ఈరోజు సాధించిన వర్గీకరణ ఫలాలను భవిష్యత్తు తరాలకు అందిస్తున్నటువంటి మీ త్యాగాల అమరత్వానికి జోహార్లు అర్పిస్తూ జాతి యావత్తు మీ యొక్క ఆశయాలతో ముందుకు సాగుతూ జాతీయా వత్తు మిమ్మల్ని స్మరిస్తూ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సంఘాల భీమదేవరపల్లి మండల నాయకులు ఎం ఎల్ ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధుకర్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ భీమదేవరపల్లి పార్నందుల సురేష్ ముల్కనూరు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుమూరి రాజు ముల్కనూరు గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ సమ్మక్క సారక్క జాతర మాజీ చైర్మన్ మాడుగుల అశోక్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆర్ బిక్షపతి అంబాల చక్రపాణి భీమదేవరపల్లి అంబేద్కర్ సంఘం కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ తూముల స్వామి అంబేద్కర్ సంఘ నాయకులు బుగ్గ సుధీర్ కుమార్ తాడూరి చిరంజీవి మాడుగుల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బైర్కాన్ పల్లి లో త్వరలో షూటింగ్ ప్రారంభం



( లోకల్ గైడ్ కేశం పేట్) జీ టీవీ తెలుగు లో త్వరలో ప్రసారం కానున్న ఋణానుబంధం సీరియల్ డైరెక్టర్ రవి ఆర్ట్ డైరెక్టర్, కో డైరెక్టర్ మరియు ఇతర టీం సభ్యుల తో లొకేషన్ సెర్చ్ లో భాగంగా కేశంపేట మండలం బైర్ఖాన్ పల్లె శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ను సందర్శించడం జరిగింది .ఆ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ,సర్పంచ్ , మరియు కళాకారులు యాదగిరిరావు యాదగిరిచారీ, ద్రోణాచారి తదితర కళాకారులను కలవడం జరిగింది.షూటింగ్ కు తమవంతు సహకరిస్తామని తెలిపారు అనంతరం అందరూ స్వామివారి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు . టీ. వీ. రంగయ్య.

## అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు

### జాతర క్రీడలను ప్రారంభించిన డిఎస్పి రాజశేఖర్ రాజు



మిర్యాలగూడ మార్చి ఒకటి (లోకల్ గైడ్ తెలంగాణ)వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో కాకతీయుల కాలం నుండి ప్రసిద్ధి శ్రీ రామలింగేశ్వర జాతర రాష్ట్రస్థాయి కబడ్డీ, కోలాటం క్రీడలను ఆదివారం దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ తో కలిసి మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ప్రారంభించారు. అనంతరం జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలను ప్రారంభించారు. అంతకుముందు శ్రీరామలింగేశ్వర దేవాలయంలో అర్చకులు రెంటాల సతీష్ శర్మ,మణిశర్మ ఆధ్వర్యంలో అర్చనలు,అభిషేకాలు దేవాలయ చైర్మన్ తో కలిసి డీఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కబడ్డీ క్రీడలలో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు ఫ్రెండ్లీ క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు.జాతర భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు బాగున్నాయన్నారు. దేవాలయం కోరుకుంటే వరాలిచ్చే దేవాలయంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్,ఎలికంటి భరత్,ఎస్సై వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్లు సాలెం రాజు, గంట స్వాతి నరసయ్య,పంచాయతీ కార్యదర్శి షేక్ జానీ, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి కార్యదర్శి బంటు చుక్కయ్య గౌడ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, కాంగ్రెస్ మండల నాయకులు రావు ఎల్లారెడ్డి,రవీందర్ రెడ్డి,ధర్మకర్తలు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలన్నీ సొంత భవనాల్లోకి.

### .రాజేంద్రనగర్, నార్సింగి-గండిపేట్ రిజిస్ట్రేషన్ నూతన కార్యాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ అద్దె భవనాల్లో కాకుండా, ప్రభుత్వానికి చెందిన సొంత భవనాల్లోనే నిర్వహించాలన్న ప్రభుత్వ ఆశయం మేరకు నేడు రాజేంద్రనగర్, గండిపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఆదివారం రాజేంద్రనగర్ లోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని పక్కనే ఉన్న మహిళా సమైక్య భవనంలోకి మార్చడం జరిగింది. నార్సింగి - గండిపేట రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బండ్లగూడ జాగీర్, హిమాయత్ సాగర్ లోని పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోకి మార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ ధనాన్ని ఆదా చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. అద్దె భవనాల్లో ఇరుకుగా ఉన్న కార్యాలయాలను విశాలమైన ప్రభుత్వ భవనాల్లోకి మార్చడం ద్వారా ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయన్నారు. అన్ని వసతులతో కూడిన ఈ భవనాలు ప్రజలకు మరింత చేరువగా ఉంటాయని తెలిపారు.భారీగా చెల్లిస్తున్న అద్దెల భారాన్ని తగ్గించడంతో పాటు కార్యాలయానికి వచ్చే ప్రజలకు వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ వంటి మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రాంగణాల్లోనే పరిపాలన సాగించడం వల్ల జవాబుదారీతనం కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## యువత, రైతు, కళాకారులకు వందనం

### ప్రపంచ రికార్డుల వేదికగా ఏబీసీ ఫౌండేషన్ సన్మానాలు

### ఏబీసీ ఫౌండేషన్ గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు లయన్ కె.వి.రమణారావు




కుత్బుల్లాపూర్ మార్చి 01 (లోకల్ గైడ్ ప్రతినిధి) ఏబీసీ ఫౌండేషన్ గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు లయన్ కె.వి.రమణారావు సమన్వయంతో, ఐ ఎస్ ఓ సర్టిఫికేట్ & ప్రపంచ రికార్డుల గ్రహీత "యువత, రైతు, కళాకారులకు వందనం అవార్డ్స్" కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ప్రముఖ బుల్లితెర నటి భవనం జ్యోతి రెడ్డికు దామోదర గుప్తా కోలేటి ప్రత్యేక సన్మానం చేశారు. వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన యువత, రైతులు, కళాకారులుకు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ వేడుకలో సాంస్కృతిక ప్రదర్శనలు, కూచిపూడి నృత్యాలు, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో శ్రీమతి ఛాయ చంద్రిక (శ్రీ మాథంగి నాట్యాలయం, కూచిపూడి డాన్స్), స్వీటీ మీనాక్షి (కూచిపూడి కళా నిలయం, హైదరాబాద్) వంటి కళామణులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొన్న ప్రతిభావంతుల ప్రదర్శనలు మాస్టర్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో నమోదు చేయబడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి భారత్ సంస్కృతిక టీవీ, దేవాలయం టీవీ, సంస్కృతిక టీవీ మాధ్యమ భాగస్వామ్య మద్దతు అందించాయి.సంస్థ తరపున రమణారావు మాట్లాడుతూ, "సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి రంగంలోని వ్యక్తికి వందనం అర్పించడమే మా లక్ష్యం" అని అన్నారు.సంప్రదించండి: 78422 78899 / 72071 77000




## ఎస్ సి వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమర వీరులకు ఘన నివాళులు

### ఎస్ సి వర్గీకరణ అమలు ప్రాణ త్యాగాధనులైన మాదిగ అమర వీరులు ఎమ్మార్పీఎస్ మిలిటెంట్ ఉద్యమకారుల పోరాటాల ఫలితమే.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 1. రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని ఎస్ .సి. వర్గీకరణకు పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కాలంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీభవపైదాడి చేసిన ఘటనలో ప్రమాదావ శత్తు 90% కాలి తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ జాతి యుద్ధ వీరులైన పొన్నాల సురేంద్ర మాదిగ. దామోదర్ మాదిగ మహేష్ మాదిగ , హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిలో భాగంగా పోలీస్ లాఠీ చార్జీలో గాయపడి మృతి చెందినభారతి మాదిగ ల చిత్రపటాలకు చిట్యాల మండల కేంద్రంలో ఎం .ఆర్. పి .ఎస్ .,ఆధ్వర్యంలోమాదిగఅమర వీరుల, చిత్రపటాలకు పూలమాలవేసిఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన సోషలిస్ట్ పార్టీ ఎం.ఎస్.పి., ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ లు హాజరై మాట్లాడుతూ ఎస్సీలను ఏబిసిడిలు గా వర్గీకరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాములో ఎస్సీ వర్గీకరణపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశత్తు కాలి తీవ్ర గాయాలతో మార్చి 1వ తేదీన మరణించడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 2017 నవంబర్ 6 తేదిన ఎస్సీ వర్గీకరణ పై తెలంగాణ ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగానే నాడు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన నిరసన ధర్నాలో పోలీసుల చార్జీలో గాయపడి స్పృహ తప్పి మృతి చెందిన దర్శనాల భారతి మాదిగ మృతి చెందడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందంటే అది ఎంతోమంది మాదిగ అమరవీరుల ఉద్యమకారుల మిలిటెంట్ ప్రజా పోరాటాల త్యాగ ఫలితమేనని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో ఎస్సీలకు కొనసాగిస్తున్న 15 శాతం రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారంగా పెంచి అమలు చేయాలని మరియు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో మాదిగ, మాదిగ ఉపకులాలకు సరియైన ప్రాతినిత్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఎం ఎస్ పి మండల అధ్యక్షులు నోముల పురుషోత్తం మాదిగ, జిల్లా కార్యదర్శి పెరిక లింగస్వామి మాదిగ , టౌన్ కన్వీనర్ జోగు ప్రవీణ్ మాదిగ , పొలిమేర దుశరథ మాదిగ, పాల రమేష్ మాదిగ , గంగాపురం గణేష్, చిత్రగంటి నవీన్ ,బోడ శ్రీను ఎరుపుల మల్లేష్ ,పెరిక లింగస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ లో ఊపిరితిత్తుల మార్పిడి విజయవంతం

### కన్సల్టెంట్ - ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ డాక్టర్ బి.విశ్వేశ్వరన్... వెల్లడి





హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 01(లోకల్ గైడ్ న్యూస్):క్లిష్టమైన శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న రోగులకు సరికొత్త ఆశలు కల్పిస్తూ అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ, ఎక్మో, లంగ్ ట్రాన్స్ ప్లాంట్ (ఊపిరితిత్తుల మార్పిడి) సేవలను విస్తృతం చేస్తోందని కన్సల్టెంట్ - ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ డాక్టర్ బి .విశ్వేశ్వరన్ అన్నారు. హనుమకొండ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన శస్త్రచికిత్స అవసరం లేకుండానే ఊపిరితిత్తుల క్యాన్సర్, క్షయ, లింఫ్ నోడ్ ఇన్ఫెక్షన్లను ముందుగానే గుర్తించేందుకు సహాయపడే ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్ వంటి అధునాతన విధానాలను నిర్వహిస్తున్నామన్నారు. వెంటిలేటర్లపై ఉన్నప్పటికీ శరీరానికి అవసరమైన ఆక్సిజన్ స్థాయిలను అందుకోలేని తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యం ఉన్న రోగుల కోసం ఆసుపత్రిలోని ఎక్మో ప్రోగ్రామ్ ప్రాణవాయువులా పనిచేస్తోందనీ,పేషేంట్ ఉన్న చోటికే వెళ్లి ఎక్మోను ప్రారంభించే ఆన్-సైట్ ఎక్మో ఇనిషియేషన్, రోడ్డు రవాణా సేవలను కూడా వైద్య బృందం అందిస్తోందన్నారు. కరీంనగర్, నాందేడ్, లాతూర్ వంటి నగరాల నుండి వచ్చిన పలువురు పేషేంట్లు ఈ సకాలంలో అందిన ఎక్మో సాయంతో కోలుకున్నారన్నారు. అధునాతన ఊపిరితిత్తుల చికిత్సలో తన అగ్రస్థానాన్ని చాటుకుంటూ, యశోద హాస్పిటల్స్ ఇటీవల 12 ఏళ్ల బాలుడికి ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన 'పారాక్వాట్' సంబంధిత ఊపిరితిత్తుల మార్పిడిని విజయవంతంగా నిర్వహించి వైద్య చరిత్రలో మైలురాయిని సృష్టించిందన్నారు. బ్రోన్కియెక్టాసిస్ మరియు ఇంటర్స్టియల్ లంగ్ డిసీజ్ వంటి చివరి దశ వ్యాధులతో బాధపడుతూ, దీర్ఘకాలికంగా ఆక్సిజన్ లేదా ఎకోపై ఆధారపడిన పేషేంట్లు ఇప్పుడు ఊపిరితిత్తుల మార్పిడి ద్వారా తిరిగి చురుకైన, స్వతంత్ర జీవితాన్ని పొందవచ్చు అన్నారు. ప్రధాన శస్త్రచికిత్సలను నివారించడంతో పాటు, గతంలో చికిత్స లేని పరిస్థితులలో ఉన్న పేషేంట్ల ప్రాణాలను కాపాల కలుగుతున్నాం అన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ పి.సంజీవ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు మట్ల బాధితులలో అర్హులకు అండగా ఉంటాం..

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి....

### మార్చి 15 నాటికి వెలుగుమట్ల బాధితులలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు...

**వెలుగుమట్ల భూదాన్ బాధితులతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి....**




ఖమ్మం జిల్లా, మార్చి 01,(లోకల్ గైడ్):వెలుగుమట్ల భూదాన్ భూములలో ఉన్న ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా కల్పించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం కలెక్టరేట్ లో వెలుగుమట్ల బాధితులతో చర్చించి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సిపి సునీల్ దత్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని,బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు.వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం,ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు.వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజకీయాలకు వాడుతున్నారని,తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు.వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే,శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు.వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారు, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు,ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందని, అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలని, ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు. ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘటన బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు.మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు,వెలుగుమట్ల బాధితులు,మీడియా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు...

## అనాధలకు సేవ చేయడంలోని ఆనందం మరెక్కడ దొరకదు-

### అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రవీణ్ కుమార్.



కొడంగల్ మార్చి 1, ( లోకల్ గైడ్ ): అనాధలకు సేవ చేయడంలోని ఆనందం మరెక్కడ దొరకదని అమ్మా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం కొడంగల్ ప్రాంతంలో మతిమితం లేని ప్రసన్నాంజనేయం అనే వ్యక్తిని చేరదీసి అతనికి కొత్త బట్టలు ఇప్పించి షెల్టర్ కల్పించడం జరిగిందని తెలిపారు. అతని ఊరు గుంటూరు అని, అతని కుటుంబ వివరాలను తెలుసుకొని వారి ఇంటికి పంపించడం జరిగిందన్నారు. అమ్మానాన్న ఫౌండేషన్ తరపున దిక్కుతోచని స్థితిలో ఉన్న అతన్ని ఆదుకొని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తగు సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. దిక్కులేనటువంటి వారికి తమ ఫౌండేషన్ సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఇలాంటి పిచ్చోళ్ళు, అనాధలు ఎక్కడైనా కనిపిస్తే వాళ్ళ వివరాలను తెలుపాలన్నారు. సేవే లక్ష్యంగా భావిస్తూ ఇలాంటి అనాధలు ఎక్కడ ఉన్న మా వంతు సహకారం అందిస్తామని చెప్పారు. స్థానిక పోలీసుల సహకారంతో ఈ అనాధను వాళ్ళ ఇంటికి చేర్చడం జరిగిందన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఇటీవల అనారోగ్యంతో మరణించిన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన కానిస్టేబుల్ ముస్కె వెంకటి కుటుంబానికి ఆయన బ్యాచ్ కి చెందిన పలువురు కానిస్టేబుల్ లు ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు 2లక్షల రూపాయల చెక్ ను అంజేశారు.తోటి కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఆయన బ్యాచ్ కానిస్టేబుళ్లను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## వెలుగు మట్ల బాధితులలో అర్హులకు అండగా ఉంటాం.....

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం: లోకల్ గైడ్:మార్చి 15 నాటికి వెలుగుమట్ల బాధితులలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరువెలుగుమట్ల భూదాన్ బాధితులతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటిఖమ్మం,వెలుగుమట్ల భూదాన్ భూములలో ఉన్న ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా కల్పించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం కలెక్టరేట్ లో వెలుగుమట్ల బాధితులతో చర్చించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజకీయాలకు వాడుతున్నారని, తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు. వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే, శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు.వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారు, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందని, అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలని, ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు. ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘటన బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, వెలుగుమట్ల బాధితులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి కామ్రేడ్ యర్ర శ్రీకాంత్‌కు ఘన నివాళులు



ఖమ్మం :లోకల్ గైడ్ :అమరజీవి కామ్రేడ్ యర్ర శ్రీకాంత్ యాడాది మాసికం సందర్భంగా స్థానిక శ్రీనివాస నగర్‌లో నిర్వహించిన కార్యక్రమం గౌరవప్రదంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు హాజరై, యర్ర శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజల హక్కుల కోసం, సమాజ అభ్యున్నతి కోసం యర్ర శ్రీకాంత్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్ర రమేష్, మాటేటి నాగేశ్వరరావు, ముక్కల రాజేష్, ధనల రమణ, రామయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొని అమరజీవికి నివాళులు అర్పించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499